



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 299 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 16 జూలై 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## ఏరోస్పేస్ ఇండస్ట్రీకి భూములు ఇవ్వలేమన్న కర్ణాటక సర్కారు


- ఏపీ వైపు చూడొచ్చు కదా అంటూ నారా లోకేశ్ పిలుపు
- కర్ణాటకలో ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ కోసం భూసేకరణ
- తీవ్రంగా వ్యతిరేకించిన రైతులు
- భూసేకరణ ప్రక్రియ ఉపసంహరించుకున్న సిద్ధరామయ్య సర్కారు
- తమ వద్ద అనుకూలమైన పాలసీ ఉందన్న నారా లోకేశ్
- ఏపీకి రావాలంటూ ఏరోస్పేస్ ఇండస్ట్రీకి ఆహ్వానం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్న, చుట్టుపక్కల గ్రామాల్లో ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం చేపట్టదలచిన భూసేకరణ ప్రక్రియను కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రైతుల తీవ్ర నిరసనల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం 1,777 ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత ప్రణాళిక వేసింది. అయితే, ఈ ప్రాంతంలోని రైతులు, భూ యజమానులు భూసేకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. పరిశ్రమలు తరలిపోయే అవకాశం ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలకు - మిగతా 2లో

## పీవీ నరసింహారావు కృషితోనే

# ఐటీ విప్లవం



- దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు
- ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే
- 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారు
- 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది
- సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది
- ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు

**ఢిల్లీ/విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. "దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చింది. మైనారిటీ ప్రభుత్వంలోనూ - మిగతా 2లో



## ఏదో ఒకటి చేయాల్సిందే

- సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం
- సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోంది
- యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారు



## ఆమెది ఆత్మహత్య కాదు.. భాజపా వ్యవస్థ చేసిన హత్య

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైంది
- 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది



## కేంద్ర ప్రభుత్వం తరపున మరింత సహకారం అందించాలి

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ
- రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించిన బాబు


**ఢిల్లీ**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా - మిగతా 3లో

## భూమిపైకి శుభాంశు శుక్లా



- అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు..
- వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు
- ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు



## కొత్త రకం రోబోలను తయారుచేసిన చైనా..

- రైళ్లలో కూడా ప్రయాణిస్తాయి!
- సరుకు రవాణా చేసేందుకు రోబోల వినియోగం
- ఎలివేటర్లు ఎక్కడం, ప్లాట్‌ఫారమ్‌లపై నడిచేలా రోబోల అభివృద్ధి
- సరుకు రవాణా ముఖచిత్రాన్ని మార్చివేసే టెక్నాలజీ

## జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది



- ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయి
- 2020లో నేషనల్ హెల్త్ అర్బన్ 15వ ఫైనాన్స్ కమిషన్ కింద 520 యూపీహెచ్సీలు మంజూరు
- ప్రస్తుత యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించాం
- విశాఖకి 48 యూపీహెచ్ఎల్‌లు మంజూరయ్యాయి

**విశాఖపట్నం**

సీఎం చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ఏపీలో వైద్యరంగంలో సంస్కరణలు తెచ్చామని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉద్ఘాటించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని చెప్పుకొచ్చారు. ఇవాళ(మంగళవారం) విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్‌లోని ఏకడమిక్ - మిగతా 3లో




## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..

- 'పహల్గామ్'పై సంచలన నివేదిక
- పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగింది
- పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర

## 'నైపుణ్యం పోర్టల్'ను సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి

- యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'
- ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నారా లోకేశ్ మంత్రి సమీక్ష
- ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో అవకాశాలు కల్పించాలని సూచన



# పదవికి వన్నె తెచ్చే గజపతిరాజు...

**విజయనగరం :** మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు అనుకున్నట్లే గవర్నర్ పదవి లభించింది. దేశంలో మొత్తం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్ గా ప్రొఫెసర్ ఆషిమ్ కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా రకవీందర్ గుప్తా, గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతి రాజును నియమించారు. దీంతో మరో తెలుగు గవర్నర్ బండారు దత్తాత్రేయను మరో రాష్ట్రానికి గవర్నర్ గా నియమిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఇంద్రసేనారెడ్డితో పాటు ఏపీకి చెందిన కంభంపాటి హరిబాబులు గవర్నర్ లుగా ఉన్నారు. అంటే తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు గవర్నర్లకు మాత్రమే అవకాశం ఉందా? అన్న సందేహం కలుగుతుంది.పూసపాటి అశోక్ గజపతి రాజు అందరికీ సుపరిచితులే. గత ఎన్నికల్లో ఆయనకు విజయనగరం ఎంపీ టిక్కెట్ ఇవ్వకుండా ఆయన కుమార్తె ఆదితి గజపతి రాజుకు విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినప్పుడే రాజుగారు గవర్నర్ అవుతారన్న ప్రచారం మొదలయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం తర్వాత పూసపాటి అశోక్ గజపతి రాజు గవర్నర్ గా నియమితులైయ్యారు. పెద్దాయన అంటే పార్టీలో అందరికీ గౌరవమే. నీతికి నిజాయితీకి పేరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్ గజపతి రాజు అనేక సార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రిగా చేసినా ఎటువంటి ఆరోపణలు ఆయనపై రాలేదు. నిక్కచ్చిగా ఉండే నేతల్లో అశోక్ గజపతి రాజు ఒకరు.ప్రస్తుతమున్న రాజకీయాల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని డిసైడ్ అయి తన వారసురాలిని పాలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు ఎటువంటి పదవి లేకుండా ఏడాది నుంచి కోటలోనే పరిమితమవుతుండటం ఆయనను అభిమానించే వారికి మనస్తాపం కలిగించేదే. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన ట్రస్ట్ విషయంలోనూ ఇబ్బంది పెట్టింది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది.టీడీపీలో సీనియర్ నేతలను పక్కన పెట్టాల్సి రావడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావడంతో ఆయనకు గత ఎన్నికల్లో టిక్కెట్ నాయకత్వం ఇవ్వలేదు. భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుండటంతో సీనియర్ నేత అయిన అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమిస్తారని ఎప్పటి నుంచో ప్రచారం జరిగింది. పూసపాటి అశోక్ గజపతి రాజు కూడా తనకు రావాల్సిన సమయంలోనే వస్తుందని, అప్పటి వరకూ వెయిట్ చేయడమే తప్ప ఏం చేయలేమని గ్రహించిన రాజుగారు ఏడాది కాలం నుంచి మౌనంగానే ఉంటున్నారు. 1951లో జన్మించిన అశోగ్ గజపతిరాజు గ్వాలియర్ లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నారు. మంచి భావాలు కలిగిన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. చంద్రబాబు కేబినెట్ లో క్షత్రియ సామాజికవర్గానికి మంత్రి పదవి దక్కనప్పుడు కూడా పూసపాటి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఖాయమని అనుకున్నారు. ఈలోపు డిప్యూటీ స్పీకర్ గా రఘురామ కృష్ణరాజును నియమించడంతో క్యాబినెట్ ర్యాంక్ కావడంతో ఇక అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గిరీ రాదేమోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కానీ అందరి ఆలోచనలు పటాపంచలు చేస్తూ ఆయన గవర్నర్ గా నియమిస్తూ విజయనగరం జిల్లా?లోనే కాకుండా రాష్ట్రంలోని టీడీపీ అభిమానులందరూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# కలకలం రేపుతున్న విజయిసాయి ట్వీట్

**విజయవాడ :** నేను రాజకీయాలకు దూరంగా ఉన్నానేమో కానీ రాజకీయం మాత్రం నా నుంచి దూరంగా లేదు" అంటూ అప్పట్లో చిరంజీవి చెప్పిన డైలాగ్ ఇప్పుడు విజయసాయిరెడ్డికి కరెక్ట్‌గా సరిపోతుంది. తనకు ఈ రాజకీయాలు వద్దు వ్యవసాయం చేసుకుంటానని చెప్పి వెళ్లిపోయి ఆరు నెలలు దాటింది. అయినా సరే ఆయనను మాత్రం రాజకీయాలు వదలడం లేదు. ఏదో రూపంలో రాజకీయాల్లో ఆయన పేరు వినిపిస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో మరింత ఎక్కువైంది. వీటికి తోడు ఆయన చేసిన ట్వీట్ మరింత ఆసక్తిని రేపుతోంది. విజయసాయిరెడ్డి ట్వీట్ చూస్తే మాత్రం ఆయన రాజకీయ రంగ పునఃప్రవేశానికి రెడీ అయినట్టు స్పష్టమవుతోంది. అయితే ఏ పార్టీలోకి వెళ్తారు ఆయనకి ఉన్న ఆప్షన్స్ ఏంటో ఒక్కసారి పరిశీలిస్తే... విజయసాయిరెడ్డి వైసీపీలోకి రావాలని ఓ వర్గం నేతలు బలంగా కోరుకుంటున్నారు. ఈ మధ్య వైసీపీ సోషల్ మీడియాలో కూడా విజయసాయి రెడ్డి రీ ఎంట్రీపై చర్చ సాగింది. దీన్ని కొందరు స్వాగతిస్తుంటే మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తే ప్రత్యర్థులకు చుక్కలే అంటూ కూడా కొందరు కామెంట్ చేశారు. దీన్ని వ్యతిరేకించిన వాళ్లు కూడా అదే రేంజ్‌లో ఉన్నారు. ఆయన్ని నమ్మే పరిస్థితిలో జగన్ లేడనే వాళ్లు లేకపోలేదు. అయితే వైసీపీ అధినాయకత్వంపై విజయసాయిరెడ్డి ఘాటుగానే విమర్శలు చేశారు. సజ్జల, వైవి సుబ్బారెడ్డిన టార్గెట్ చేస్తూ ఆరోపణలు గుప్పించారు. జగన్‌పై ఎలాంటి విమర్శలు చేయకపోయినప్పటికీ వారి మాటలు విని తనపై ద్వేషం పెంచుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన్ని మళ్లీ వైసీపీ అక్కున చేర్చుకుంటుందా అనేది అనుమానమే. అయితే ఇంతకంటే దారుణంగా మాట్లాడిన వాళ్లనే జగన్ అక్కున చేర్చుకొని మంత్రిపదవులు ఇచ్చారని



వారితో పోల్చుకుంటే విజయసాయిరెడ్డి చాలా బెటర్ అంటున్నారు. బొత్స, ధర్మాన ప్రసాదరావు, వంశీ లాంటి వాళ్లను గుర్తు చేస్తున్నారు.ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానించినా మిగతా నాయకులతో పొసగడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారిపై విమర్శలు చేసిన వ్యక్తి ఇప్పుడు వారితో కలిసి పని చేసే పరిస్థితి ఉంటుందా అనేది అనుమానే అంటున్నారు. ఆయన స్థాయికి తగ్గట్టు ఉండదని భవిష్యత్‌లో ఎలాంటి పదవుల్లో కూడా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే మాట గట్టిగా వినిపిస్తోంది. అందుకే అలాంటి ఆలోచన విజయసాయిరెడ్డి చేయకపోవచ్చని మాట బలంగా వినిపిస్తోంది. రెండో ఆప్షన్ బీజేపీ. విజయసాయిరెడ్డికి బీజేపీ అధినాయకత్వం వద్ద మంచి పలుకుబడే ఉంది. వైసీపీతో పోల్చుకుంటే బీజేపీ నేతలతో ఎలాంటి విభేదాలు లేవు. కేవలం రాష్ట్రంలో టీడీపీ, జనసేన నేతలు మాత్రమే అభ్యంతరం చెప్పే అవకాశం ఉంది. ఢిల్లీ నుంచి నెల్లూరు బీజేపీ వరకు అందరూ ఆయన్నిఆహ్వానించే వాళ్లే అంటున్నారు. ఉన్న రెండు ఆప్షన్స్‌లో దీనికే విజయసాయిరెడ్డి మొగ్గు చూపుతారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. భగవద్గీత శ్లోకం చెప్పిన విజయసాయి రెడ్డి బీజేపీలోకి వెళ్తున్నట్టు హింట్ ఇచ్చారనే వారు ఉన్నారు. ప్రతిపక్షంతోపాటు అన్ని రాజకీయా పార్టీలు రాజధర్మాన్ని పాటించాలనే స్టేట్మెంట్‌తో తన ట్వీట్ ప్రారంభించారు. కర్మణ్యే వాధికారస్తే అనే శ్లోకంతో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కర్మలను ఆచరించడంపైనే అధికారము ఉంటుందని వాటి ఫలితాలపై ఉండదని చెప్పుకొచ్చారు. ఆ ఆ ఫలితాలకు కారణం కాకూడదని అలాగనే పనులు చేయకుండా ఉండొద్దని అన్నారు. ఇది కచ్చితంగా తన పొలిటికల్ రీ ఎంట్రీపై ఇచ్చిన హింటే అంటున్నారు అభిమానులు. ఈ ట్వీట్‌పై మరో వాదన కూడా వినిపిస్తోంది. లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డిని మరోసారి సిట్ పిలిచింది. దానిని ఉద్దేశించే పెట్టి ఉంటారని అంటున్నారు. సిట్ విచారణ ఫలితం ఎలా ఉన్నా సరే నీకు తెలిసింది చెప్పి రావడం ధర్మం అనే యాంగిల్‌లో ఈ ట్వీట్‌ను డీ కోడ్ చేస్తున్నారు మరికొందరు. ఏమైనా సరే విజయసాయిరెడ్డి మాత్రం ఒక్క ట్వీట్‌తో అందరి బుర్రలకు పని చెప్పారు. ఆయన సీఏ బుర్రలో ఏముందో తెలియదు కానీ దాన్ని డీ కోడ్ చేసే పని మాత్రం సోషల్ మీడియాకు ఇతరులకు ఇచ్చేశారు. దీనిపై ఎవరు ఎన్ని విశ్లేషణలు చేసినా సిట్ విచారణకు వచ్చినప్పుడు ఆయన చెప్పే విషయాల కోసం మరికొందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్..

**విశాఖపట్టణం :** ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్ధతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. 'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను కూడా సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు.ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. దీనిలో 150 షాపులను మూసివేశారు. ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈగల్ బృందాలు, రైల్వేశాఖ కలిసి తనిఖీలు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి 37 కిలోల గంజాయి, 152 గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు ఒకప్పుడు గంజాయికి హబ్‌గా ఉండేవి. కానీ ఇప్పుడు అక్కడ మంచి కాఫీని పండిస్తున్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఏజెన్సీలో 325 హాట్ స్పాట్‌లను గుర్తించాము. గిరిజనుల జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ పంటల సాగుకు సహాయం చేస్తున్నాము. ఎక్సైజ్ ఆదాయంలో 2% ఈగల్ విభాగానికి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది' అన్నారు. ఏపీ హోంమంత్రి అనితకు ఊహించని అనుభవగంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈగల్ ఐజీ రవికృష్ణ. 'విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు గతంలో గంజాయి హబ్‌గా పేరు ఉంటే.. ఇప్పుడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మారుతున్నాయి. త్వరలో ఆపరేషన్ గరుడ 2 మొదలవుతుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా 1972కు సమాచారం ఇస్తే 24గంటలు ఈగల్ సిబ్బంది అందుబాటులో ఉండి చర్యలు తీసుకుంటారు' అని వివరించారు.

## కేంద్ర ప్రభుత్వం తరపున మరింత సహకారం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

నియమించిన నేపథ్యంలో అమిత్‌షాకు సీఎం థాంక్స్ చెప్పారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటున్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు.

## వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ

**విజయనగరం :** చారిత్రక బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ ఎంపిక అయ్యింది. ఈ అవార్డును విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జులై 15న ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు.బొబ్బిలి వీణ సరస్వతి వీణగా ప్రసిద్ధి గాంచింది. ఈ సంగీత వాద్యాన్ని దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ గౌరవంగా చూస్తారు. వీణ నిర్మాణంలో ఉపయోగించే పనస మరియు సంపంగి చెక్కలతో తయారుచేయడం ఈ వీణ యొక్క ప్రత్యేకత. ఇక్కడ తయారయ్యే గిఫ్ట్ వీణలు కూడా విశేషంగా ఆదరణ పొందుతున్నాయి. వీటిని జ్ఞాపికలుగా ప్రసిద్ధ వ్యక్తులకు బహూకరించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. బొబ్బిలి వీణ ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక గౌరవాలను సంపాదించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ వీణను చూసి అభినందించగా, జి-20 సదస్సు, విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ వంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో వీణ ప్రదర్శనలు ప్రపంచానికి పరిచయం అయ్యాయి. బొబ్బిలి వీణ చిత్రంతో పోస్టల్ స్టాంపులు, నాణేలు కూడా ముద్రించబడ్డాయి. వీణలు ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి అవుతుండటంతో ఈ హస్తకళకు మంచి మార్కెట్ ఏర్పడింది.వీణ తయారీ ప్రధానంగా బొబ్బిలి పట్టణానికి సమీపంలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతుంది. ఈ గ్రామంలోని దాదాపు పలు కుటుంబాలు బొబ్బిలి రాజుల కాలం నుంచి వీణ తయారీలో నిమగ్నమై జీవనం కొనసాగిస్తున్నాయి.

## ఏరోస్పేస్ ఇండస్ట్రీకి భూములు ఇవ్వలేమన్న కర్ణాటక సర్కారు

-మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యతనిస్తూ భూసేకరణను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "ఈ వార్త విన్నందుకు బాధగా ఉంది. అయితే, నా దగ్గర మీకోసం ఓ మంచి ఆలోచన ఉంది. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు పరిశీలించకూడదు? మీ కోసం మా వద్ద ఒక ఆకర్షణీయమైన ఏరోస్పేస్ పాలసీ ఉంది. అత్యుత్తమ ప్రోత్సాహకాలతో పాటు, బెంగుళూరుకు దగ్గరగా 8,000 ఎకరాలకు పైగా భూమి కూడా ఉంది! త్వరలోనే మనం కూర్చుని మాట్లాడుకోవాలని ఆశిస్తున్నాను" అంటూ నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.

## పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం

-మొదటిపేజీ తరువాయి

పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయి కొనసాగించారు. వాజ్‌పేయి హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## 'నైపుణ్యం పోర్టల్' ను సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి

యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 'నైపుణ్యం పోర్టల్' ను ఆగష్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678 ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్ టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సర్కార్ మా భూములు లాక్కుంటుంది

-మొదటిపేజీ తరువాయి

ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. మీ పోరాటానికి అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అవసరమైతే గ్రామానికి కూడా వస్తానని జగన్ చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్ మాట్లాడుతూ.. కరేడులో భూసేకరణ వెనుక పెద్ద కుట్రలు ఉన్నాయన్నారు. ఆల్రెడీ ఇండోసోల్‌కు భూములు తీసుకుని మళ్ళీ భూసేకరణ ఎందుకు? అంటూ ఆయన ప్రశ్నించారు. "పచ్చని పంటపొలాలను లాగేసుకుంటామంటే ఒప్పుకోం. వైఎస్ జగన్‌ని కలిసి ప్రభుత్వ కుట్రలను వివరించాం. ఇండోసోల్ కి ఆల్రెడీ భూములు ఎలాట్ చేసి ఇప్పుడు మరోచోట ఇస్తామంటూ భూములు సేకరించటం కరెక్ట్ కాదని మధుసూదన యాదవ్ అన్నారు.

కరేడు గ్రామ రైతు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా రైతుల సమస్యలను వైఎస్ జగన్‌కి వివరించాం. మాకు అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. జగన్ మా గ్రామానికి వస్తానన్నారు. మా ప్రాణామైనా ఇస్తాం.. కానీ ప్రభుత్వానికి మా భూములు ఇవ్వం. పరిశ్రమల పేరుతో భూములు లాక్కోవాలని చూస్తున్నారు. ఇండోసోల్ పేరుతో భూ వ్యాపారం చేస్తామంటే సహించం. సెంటు భూమి కూడా ఈ ప్రభుత్వానికి ఇచ్చేదిలేదు

ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ.. "మా హయాంలో రామాయపట్నం పోర్టు తెచ్చినప్పుడు ఒక్క సమస్య కూడా రాలేదు. బాధితులకు నచ్చచెప్పి పునరావాసం కల్పించాం. ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు కావాల్సిన భూములు కూడా ఇచ్చాం. కానీ చంద్రబాబు ప్రభుత్వం కుట్ర చేసింది. ఇండోసోల్‌ను బలవంతంగా మరో చోటకు తరలించాలని చూస్తోంది. కరేడులో అన్ని రకాల పంటలు పండుతాయి. ..సంవత్సరం పొడవునా పంటలు పండే గ్రామం అది. రెండున్నర వేల మత్స్యకార కుటుంబాలను ఖాళీ చేయించాలని చూస్తున్నారు. ఎస్టీలంతా గ్రామంలోని పొలాల్లో పనులు చేసుకుని బతుకుతారు. వారిని కూడా వెళ్లగొట్టాలని చూస్తున్నారు. కరేడులో 18 వేల మంది ఉన్నారు. వారందరినీ రోడ్డున పడేయాలని చూడటం కరెక్ట్ కాదు. సముద్రం ఒడ్డున 30కిమీ వరకు భూములు లాక్కునే కుట్రలు జరుగుతున్నాయి. అనేక గ్రామాలను కబళించడానికి ప్రయత్నం చేస్తున్నారు" అని మాధవరావు మండిపడ్డారు.

## జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది

-మొదటిపేజీ తరువాయి

బ్లాక్‌ను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, కూటమి నేతలు, వైద్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. 2020లో నేషనల్ హెల్త్ అర్బన్ 15వ ఫైనాన్స్ కమిషన్ కింద 520 యూపీహెచ్సీలు మంజూరు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించామని తెలిపారు. విశాఖకి 48 యూపీహెచ్ఎల్‌లు మంజూరయ్యాయని వివరించారు. స్టేట్ క్యాన్సర్ సెంటర్ 2018లో మంజూరయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. సంవత్సరంలో ఏడు కోట్ల 48 లక్షల ఓపీలు నమోదు అవుతున్నాయని వెల్లడించారు. గత సంవత్సర కాలంగా 17శాతం ఐపీ సేవలు పెరిగాయని... 7శాతం డయగ్నోస్టిక్ టెస్టులు పెరిగాయని తెలిపా రు. రాష్ట్రంలో ఓపీ, ఐపీ సేవలు భారీగా పెరిగాయని అన్నారు. సూపర్ స్పెషాలిటీలో 59శాతం వేకెన్సీలు ఉన్నాయని చెప్పారు. టెలి మానస్‌లో భాగంగా మానసిక కౌన్సెలింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు మంత్రి సత్యకుమార్ యాదవ్. గత జగన్ ప్రభుత్వం పేదల వైద్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు ఎలాంటి నిర్మాణాలు చేయలేదని విమర్శించారు. జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వంలో భూమిని ఆక్రమించి పార్టీ ఆఫీసులు నిర్మించుకున్నారని.. కానీ పేదల కోసం ఎలాంటి ఆస్పత్రి నిర్మాణాలు చేపట్టలేదని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేసినప్పటికీ ఆస్పత్రుల కోసం చర్యలు తీసుకోలేదని.. కానీ వారి సొంతంగా నివాసం ఉండటానికి రుషికొండలో పెద్ద ప్యాలెస్ కట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఏపీలో జగన్ ప్రభుత్వ విధానం వల్ల సైకాలజిస్ట్‌ల కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో జగన్ పరామర్శల యాత్రల పేరుతో దండయాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏపీలో జగన్ వికృతమైన చేష్టలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సొంత కార్యకర్తల ప్రాణాలను పణంగా పెట్టి దాడులను ప్రోత్సహిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శాస్త్ర సాంకేతికతతో పాటు నైపుణ్యమూ నవీకరణ కావాలి

## ఎస్.పి.ఐ.ఎం.ఎం. డైరెక్టర్ చిలుకూరి రామ్ కుమార్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజాభివృద్ధిలో యువత నైపుణ్యం పాత్ర ఎంతో ఉందని, ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశపు టెక్నాలజీతో పాటు వ్యక్తిగత నైపుణ్యం కూడా అభివృద్ధి చెందాలని, అందువల్ల యువత నవీన శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటి కప్పుడు స్వయంచాలకంగా అభివృద్ధి చేసుకోవాలని ది సెక్యూరిటీ ప్రింటింగ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ చిలుకూరు రాంకుమార్ పిలుపును ఇచ్చారు. “ఏఐ., డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువత సాధికారత “ అనే ఇతివృత్తంతో స్థిరమైన భవిష్యత్తు కోసం యువత సాధికారతకు ఐక్యరాజ్య సమితి తీర్మానించి పిలుపును ఇచ్చింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ “మేరా యువ భారత్ కాకినాడ జిల్లా ఆద్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం శ్రీసత్యదేవా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం (వరల్డ్ యూత స్కిల్ డే) 2025 వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా రాంకుమార్ పాల్గొని విద్యా, వృత్తి నైపుణ్యం ఏ విధంగా పెంచుకోవాలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన యువ విద్యార్థులను



ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో ఉద్యోగాలు లేకపోవటానికి ప్రధాన కారణం వ్యక్తిగత నైపుణ్యం లేకపోవడం ఒక కారణం అన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి తమ వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోపోతే సమాజం వెనుకబడి పోతుందని, విద్యార్థులు ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన కోసం కావలసిన విద్యతోపాటు నైపుణ్యం అభివృద్ధి చేసుకుంటే లక్ష్య సాధన సులభం అవుతుందని అన్నారు. విద్యతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్న అర్హులే ఉద్యోగానికి ఎంపిక అవుతున్నారని, విద్యతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. దేశ పురోభివృద్ధిలో యువత పాత్ర ఖచ్చితంగా ఉంటుందని, యువత మంచి నైపుణ్యాలు కలిగి ఉండి వాటిని ఎప్పటికప్పుడు నవీకరణ చేసుకోవటం వల్ల దేశ అభివృద్ధి సులభతరం అవుతుందని అన్నారు. మన దేశంలో కరోనా అనంతరం టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందిందని మనుషులు బయట తిరగలేని పరిస్థితులలో కూడా టెక్నాలజీని ఉపయోగించి అన్ని కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించారని, అందుకే ప్రతి ఒక్కరూ ఎప్పటి కప్పుడు మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ముందడుగు వేయాలని రాంకుమార్ పిలుపును ఇచ్చారు. ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్ హాజరు అవ్వగా ఉపాధ్యాయులు, కొండరాజు, మణికంఠ, చిట్రా పాపారావు, హరిత, మై భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ఈవ్ టీచింగ్, ర్యాగింగ్ నివారించడానికి డ్రోన్స్‌తో పాఠశాలలు కళాశాలల దగ్గర పటిష్ట నిఘా

**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ మరియు నగరపాలక పాఠశాలలు, ప్రైవేట్ కళాశాలల వద్ద ప్రతిరోజు ఉదయం,



సాయంత్రం సమయాలలో డ్రోన్స్ తో ప్రత్యేక నిఘా చర్యలు కొనసాగిస్తున్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా అనుమానిత వ్యక్తులను గుర్తించడం, విద్యార్థిని, విద్యార్థులలో భద్రత భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా, శాంతి భద్రతల పర్యవేక్షణకు డ్రోన్స్ ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రోన్స్ వినియోగించడం వలన విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులు, కళాశాలల యాజమాన్యాలు సంతోషాన్ని వ్యక్తపరిచి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏసుదాసుకు పార్టీలో సముచిత గౌరవం

## జన్మదినం సందర్భంగా అన్నవితరణ, ఉచిత వైద్య శిబిరం నిర్వహణ....





**కాకినాడరూరల్: విశ్వం వాయిస్ న్యూస్** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసుకు ఎప్పుడు సముచిత స్థానం తగిన గౌరవం ఉంటుందని ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. దాసు జన్మదిన సందర్భంగా ఆయనకు పలువురు ప్రజాప్రతిని ధులు కూటమి పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు హాజరై భారీ ఎత్తున శు భాకాంక్షలు చెప్పారు. స్థానిక రమణయ్యపేట రోడ్డులో టీడీపీ కాకినాడ రూరల్ పార్టీ కార్యాలయం వద్ద దాసు జన్మదినం సందర్భంగా అన్న వితరణ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందకరమని వారు వ్యక్తం చేశారు. దాసుకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నిమ్మకాయల చిన రాజప్ప, టీడీపీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణ మూర్తి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, నురుకుర్తి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, దేవి వెంకన్న, మల్లిపూడి వీరు బీజేపీ నాయకులు చిలుకూరి రామ్ కుమార్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, రంబాల వెంకటేశ్వరరావు, గట్టి సత్యనారాయణ తదితరులు హాజరై దాసుకు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సన్మానించారు. సుదూర ప్రాంతాల నుంచి హాజరై జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం పట్ల వారికి దాసు ధన్యవాదాలు ప్రకటించారు. తన జన్మదినం సందర్భంగా అన్న వితరణ, కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఏసుదాసు ఆనంద వ్యక్తం పరిచారు.

# సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం సంక్షేమాంధ్రప్రదేశ్‌గా మార్చుతున్నాం

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గత ప్రభుత్వ అవకతవకల వల్ల ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం సుపరిపాలనతో సంక్షేమాంధ్రప్రదేశ్‌గా మారుస్తోందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా. పొంగూరు నారాయణ అన్నారు. మంగళవారం జగ్గంపేటలో జరిగిన సుపరిపాలన %-% తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి 10 లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపిందని విమర్శించారు. ప్రస్తుతానికి ప్రజలు చెల్లిస్తున్న పన్నులు అంతా గత ప్రభుత్వం తీసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతున్నాయి అని వ్యాఖ్యానించారు.అయినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రతి ఒక్క వాగ్దానాన్ని తూచ తప్పకుండా నెరవేర్చుతున్నామని వెల్లడించారు.



**ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలు వెల్లడిస్తూ,**

మొదటి నెలలోనే ప్రతి పాత పెన్షన్‌దారుడికి ?7000 చెల్లించామన్నారు.

వికలాంగుల పెన్షన్‌ను ?6000కి,

కిడ్నీ రోగులకు ?10,000కి,

మంచం మీద ఉన్న (బెడ్‌రిడెన్) పేషెంట్లకు ?15,000కి పెంచినట్లు తెలిపారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. “తల్లి కి వందనం” పథకంలో 67 లక్షల మంది పిల్లల పేరుపై రూ.10 వేల కోట్ల రూపాయలను వారి తల్లుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు.

ఇంకా, ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. “సుపరిపాలన %-% తొలి అడుగు” కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన పొందుతోందని, ఇది ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గం సహకార సారథులు వీరే

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, జిల్లా సహకార బ్యాంకులకు పాలక మండళ్ల నియామకాలకు ఎన్.డి.డి.ఎ. కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలకు పాలక మండళ్ళ నియామకాల ప్రక్రియను జూలై నెలాఖరు నాటికి పూర్తి చేయాలని భావించిన ప్రభుత్వం విడతల వారీగా నియామకాలను చేపడుతున్నది. వాస్తవంగా పాలక మండళ్ల పదవీ కాలం 2018 తోనే ముగిసింది. 2018 లో అధికారంలో ఉన్న తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించకుండా కేవలం త్రీ మెన్ కమిటీల పేరుతో నామినేటెడ్ విధానంలో పాలక మండళ్లను ఏర్పాటు చేసింది. 2019 లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఆ నామినేటెడ్ విధానాన్నే కొనసాగించింది. దీంతో అప్పటి నుంచి సహకార సంఘాలకు ఎన్నికలు జరగలేదు. 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటి వరకూ నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు అందరితో రాజీనామాలు చేయించి ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రస్తుతం కూడా సహకార సంఘాల ఎన్నికల జోలికి పోకుండా త్రీ మెన్ కమిటీలనే నియమిస్తోంది. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో రెండో దఫాలో 5 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు అధ్యక్షులను, సభ్యులను ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన వివరాలను ఎమ్మెల్యే సత్యప్రభ మంగళవారం మీడియాకు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్.డి.ఏ. కూటమిలోని తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు సమానం ప్రాతినిధ్యం కల్పిస్తూ నూతన పాలకవర్గ సభ్యులు ఎంపిక చేసామని ఆమె వెల్లడించారు. నూతన పాలక వర్గ సభ్యులు అందరికీ అభినందనలు తెలిపారు. లంపకలోవ సహకార సంఘానికి చైర్ పర్సన్ గా వరుపుల రామకృష్ణ, సభ్యులుగా నియమితులు అయ్యారు. వొమ్మంగి సహకార సంఘానికి చైర్ పర్సన్ గా సత్యంశెట్టి సీతారామం, సభ్యులుగా కొప్పన శ్రీనివాసరావు, దేవర రామకృష్ణ నియమితులు అయ్యారు. ఏలేశ్వరం సహకార సంఘానికి చైర్ పర్సన్ గా సుత్తి బూరయ్య ఏ అప్పలరాజు, సభ్యులుగా వైబోగుల సుబ్బారావు, కొప్పిశెట్టి సూరిబాబు, శంఖవరం సహకార సంఘం చైర్ పర్సన్ గా పర్వత సత్యనారాయణ, సభ్యులుగా గుండ్రాజు సత్యనారాయణ, పల్లా అర్జుబాబు, కత్తిపూడిలోని ది కత్తిపూడి కర్షక సేవా ప్రాథమిక వ్యవసాయ



సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ గా గౌబు కృష్ణమూర్తి, సభ్యులుగా శరణం జయబాబు, పట్టెం సత్తిబాబు నియమితులు అయ్యారు. శంఖవరం సహకార సంఘం చైర్ పర్సన్ పర్వత సత్యనారాయణ తాజా మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాదుకు అన్నయ్య కావడం విశేషం. పూర్వపు ఎస్.ఎస్.ఎల్.సి. చదువుకున్న పర్వత సత్యనారాయణ గతంలో ఏ పదవులనూ చేపట్టలేదు. సాధారణ వ్యవసాయ రైతుగానే కొనసాగుతూ 30 మే 2019 – 4 జూన్ 2024 ఐదేళ్ళ కాలపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనా కాలంలో శంఖవరం గ్రామ పార్టీ అంతర్గత రాజకీయాల్లో చురుకుగా ఉన్న ఈయన 2024 శాసనసభ ఎన్నికల సందర్భంగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వరుపుల సత్యప్రభ సమక్షంలో తన స్వగృహంలో నిర్వహించిన పార్టీ చేరికల్లో పార్టీ కండువాను కప్పుకున్నారు. ఫలితంగా నేడు శంఖవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ నామినేటెడ్ పదవిని కట్టబెట్టి ఆయన రుణం తీర్చుకున్నారు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ. ఈ సందర్భంగా శంఖవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ పర్వత సత్యనారాయణకు పలువురు అభినందనలు తెలిపారు.

## పదవీ విరమణ చేసిన ఇద్దరు హెూంగార్డులకు చేయూత విరాళాలు అందించిన జిల్లా ఎస్పీ...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి, పదవీ విరమణ పొందిన ఇద్దరి హెూంగార్డులకు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ చేయూత విరాళాలు అందించారు. ఇటీవల పదవీ విరమణ పొందిన మహిళా హెూంగార్డ్ సిహెచ్. భవానీకి జనరల్ హెూం గార్డ్స్ 626 మంది ఒక రోజు జీతం కంట్రిబ్యూషన్ చెయ్యగా, ఆ మొత్తం రూ.4,44,460/- చెక్ రూపంలో విరాళంను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు.అదేవిధంగా పదవీ విరమణ పొందిన మరొక హెూంగార్డ్ పి. రామకృష్ణారావుకు డిప్యుటేషన్ పనిచేస్తున్న 278 మంది హెూంగార్డ్స్ ఒకరోజు జీతం కాంట్రిబ్యూషన్ చేయగా, ఆ మొత్తం రూ. 1,97,380/- చెక్ రూపంలో అందజేశారు. పోలీసుశాఖలో హెూంగార్డుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన లేదా ప్రమాదవసాత్తు లేదా అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెూంగార్డు కుటుంబాలను ఆర్థికంగా “చేయూత” విరాళం ద్వారా ఆదుకొనేందుకు కాకినాడ జిల్లా హెూంగార్డ్సు విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెూమ్ గార్డ్స్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ ఎమ్. నరసింహమూర్తి పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్కలు - ప్రతిరోజూ నీరు పోసి ప్రాణం పోద్దాం. .ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### జగ్గంపేటలో ‘ఏక్ పేడ్ మా కే నామ్’ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** భారత ప్రభుత్వం చేపట్టిన ‘మై భారత్’ ఉద్యమంలో భాగంగా మణికర్ణిక యువజన సంఘం ఆధ్వర్యంలో, “ఏక్ పేడ్ మా కే నామ్” (ఒక మొక్క %-% అమ్మ పేరు మీద) కార్యక్రమాన్ని జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా తల్లి పేరుతో మొక్కలు నాటే ప్రక్రియ కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో వినూత్నంగా ఈ కార్యక్రమం సాగుతోంది. యువత తల్లిపై చూపించే ప్రేమను ఈ మొక్కలపట్ల చూపాలి. భవిష్యత్తు తరాల కోసం పచ్చని పర్యావరణాన్ని అందించాలి” అని చెప్పారు. అలాగే, మణికర్ణిక యువజన సంఘం చేస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. సంఘ అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజా అనూష మాట్లాడుతూ ౹సృష్టికి మూలం అమ్మే. అమ్మ పేరుతో నాటిన మొక్కకు ప్రతిరోజూ నీరు పోసి ప్రాణం పోద్దాం. పర్యావరణ పరిరక్షణకు అమ్మ ప్రేమే మార్గదర్శిగా నిలవాలిఅని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చెన్నారావు మాట్లాడుతూ “పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు. విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణకు తగిన పాత్ర పోషించాలి” అని సూచించారు. ఈ సందర్భంగా పర్యావరణ అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు భారత ప్రభుత్వ సర్టిఫికెట్లను, “మేమేంటో” గుర్తింపులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.వి.ఎస్. చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఎస్.వి.ఎస్. అప్పలరాజు, మారిశెట్టి భద్రం, టీం మణికర్ణిక ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు వీరబాబు, చిక్కాల మణికంఠ, రమేష్, స్వామి, నాని, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత బొట్టు బంగారం జన్మదిన వేడుకలు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మం డలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొట్టు బంగారం జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లయ్య ఆధ్వర్యంలో బుల్లయ్య నివాస గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నూకపెయ్యి సందీప్, గిడ్ల అనిల్ మారే రంజిత్ తదితరులు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## కార్పొరేట్ల యుద్ధ లాభాలు

ఏడాదిన్నరకు పైగానే గాజాపై ఇజ్రాయిల్ విరుచుకుపడుతున్నది. ఇప్పటివరకు 85 వేల టన్నుల బాంబులతో ఆ ప్రాంతాన్ని శిథిలాల కుప్పగా మార్చింది. 18 నెలల కాలంలో గాజాపై ఇజ్రాయిల్ జారవిడిచిన బాంబులు హిరోషిమాపై వేసిన అణుబాంబు శక్తి కంటే ఆరు రెట్లు ఎక్కువ. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 56 వేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని గాజా హెల్త్ మినిస్ట్రీ ప్రకటించింది. లక్షలాది మందికి క్షతగాత్రులయ్యారు. గాజా జనాభాలో సగం మంది నిర్వాసితులయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో కూడా వెయ్యి మంది పాలస్తీనియన్లు మరణించారు. అక్రమ సెటిల్ మెంట్ కార్యకలాపాలు, హింస పెరిగాయి. ఈ చర్యలను ఇప్పటికే ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసీజే) ఆక్షేపించింది. దీన్ని జెనోసైడ్‌గా నిర్ధారించేందుకు అన్ని ఆధారాలున్నాయని చెప్పింది. అయితే ఈ మరణ మృదంగానికి, యుద్ధం దీర్ఘకాలం కొనసాగడానికి కారణాలను చెబుతూ 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' పేరిట యూఎన్ స్పెషల్ రిపోర్టర్ ఫ్రాన్సె స్కా అల్బనీస్ యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు నివేదిక సమర్పించింది. లాభాల కోసం కార్పొరేట్ కంపెనీలు చేసే దురాగతాలను మరోసారి ప్రపంచానికి తెలియజేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం వంటి ప్రసిద్ధ కంపెనీలు తమ ప్రయోజనాల కోసం గాజాలో జెనోసైడ్ కొనసాగేలా మద్దతుగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ సంస్థలు జెనోసైడ్, ఆక్యుపేషన్‌లో పాల్గొంటూ అంతర్జా తీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. గాజా సంఘర్షణలో 48కి పైగా కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటున్నట్లు 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' నివేదిక తెలిపింది. ఇందులో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం, పాలంటిర్ టెక్నాలజీస్, లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం 2023 నుంచి టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్చేంజ్ 213 శాతం పెరిగి, 225.7 బిలియన్ డాలర్ల మార్కెట్ లాభాలను సాధించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐకు డిమాండ్ పెరగడంతో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు లాభాలు పొందుతున్నాయి. 2023 నుండి ఇజ్రాయిల్ సైనిక వ్యయం 65శాతం పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరడంతో ఆయుధ సంస్థలు సైతం లాభాల్లో నడుస్తున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో నిఘా, టార్గెటింగ్ కోసం మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవలను వినియోగిస్తున్నది. 2023 అక్టోబర్ నుండి 2024 మార్చి వరకు, అజూర్ ఏఐ సేవల వినియోగం 64 రెట్లు, స్టోరేజ్ సేవలు 60 శాతం పెరిగినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తున్నది. దీంతో 2025 మొదటి త్రైమాసికంలో మైక్రోసాఫ్ట్ 70 బిలియన్ డాలర్ల ఆదాయంతో 18 శాతం లాభాల పెరుగుదలను నమోదు చేసిందని ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదిక పేర్కొంది. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి క్లౌడ్ సేవలు అందిస్తున్న గూగుల్ క్లౌడ్ 2024 చివరి త్రైమాసికంలో 12 బిలియన్ డాలర్ల ఆదాయంతో 30 శాతం పెరుగుదలను, అమెజాన్ వెబ్ సర్వీసెస్ 28 బిలియన్ డాలర్ల ఆదాయంతో 19 శాతం పెరుగుదలను సాధించాయని నివేదికలో పొందుపరిచింది. పాలంటీర్ టెక్నాలజీస్, ఐబీఎం వంటి కంపెనీలు సైతం వివిధ సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ యుద్ధం కోసం ఇజ్రాయిల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేస్తూ గణనీయమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎల్బిట్ సిస్టమ్స్ లాభాలు 18.7 శాతం పెరిగాయి. ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేసే లాక్‌హీడ్ మార్టిన్ సైతం లాభాల్లో ఉన్నది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్ ఇళ్లు, మసీదులు, ఇతర మౌలిక సదుపాయాలను కూల్చి వేయడానికి క్యాటర్ పిల్లర్, వోల్వో వంటి కంపెనీలు



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పాముకాటు పట్ల అవగాహన అవసరం




పాములు క్రెటేషియస్ కాలం అనగా 150 మిలియన్ సంవత్స రాల పూర్వం బల్లుల నుండి పరిణామం చెందినట్లు భావి స్తారు. సర్పాలకు సంబంధించిన విజ్ఞానాన్ని 'సర్పెంటాలజీ' లేదా 'ఒఫియాలజీ' అంటారు. ప్రతి సంవత్సరం జూలై 16న ప్రపంచ పాముల దినోత్సవం జరుపుకుంటారు. భారత దేశంలో, హిందువులు పాముల్ని నాగ దేవతలుగా పుజిస్తారు. పాములు లేదా సర్పాలు పొడవుగా, పొలుసులు కలిగి, కాళు లేని, భూచరాలైన సరీసృపాలు. ఇంతవరకు పాములలో 2,900 జాతులను గుర్తించారు. ఇవి అంటార్కిటికాలో మినహా ప్రపంచ మంతటా విస్తరించి ఉన్నాయి. ఇందులో చాలా వరకు విషపూరితం కావు. మొత్తం ఇరవై కుటుం బాలలో మూడింటికి చెందినవి మాత్రమే హానికరమైనవి. పాములకు చెవులు ఉండవు. భారతదేశంలో అనేక రకాల పాములు ఉన్నా వాటిలో విషపూరిత మయినవి కొన్ని మాత్రమే. ముఖ్యంగా నాగుపాము, రక్త పింజరి, కట్లపాము, రాచనాగులలో విషం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 'ప్రతి సంవత్సరం 50 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పాటుకాటుకు గురవుతున్నారు. 50వేల మంది మనుషులు పాము కాటు మూలంగా చనిపోతున్నారని అంచనా. ప్రపంచంలో ఒక్క ఐర్లాండ్ దేశంలో మాత్రమే పాములు లేవు. మిగిలిన అన్ని ప్రాంతాల్లో 3 వేల జాతుల పాములున్నాయి. మన దేశంలో ఉన్న 250 జాతులలో 52 విష సర్పాలు. అమెరికా, ఆస్టేలియా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో పాము కాటు మరణాలు పదుల సంఖ్యల్లో ఉంటున్నాయి. అతి పొడవైన పాము...అనకొండ, దక్షిణ అమెరికాలోని అనకొండ పొడవు రమారమి 5.5 మీటర్లు. (18 అడుగులు). అతి చిన్న పాము త్రెడ్ పాము...పొడవు 11 సె.మీ. (4.4 అంగుళాలు). వెస్ట్ ఇండీస్ లో కనబడుతుంది. అతి పొడుగాటి కోరలు గల పాము గబూన్ వైపర్... వీటి కోరలు 5 సె.మీ. (2 అంగుళాలు) కంటే ఎక్కువ. అత్యధిక వేగంతో ప్రాకే పాము... ఇది గంటకు 19 కి.మీ. (12 మైళ్ళు) వేగంతో ప్రయాణిస్తుంది. పాములు పూర్తిగా మాంసాహారులు. ఈ పరభక్షకాలు ఎక్కువగా బల్లులు, చిన్న పాములు, జంతువులు, పక్షులు, గుడ్లు, చేపలు, కీటకాలు భుజిస్తాయి. కొన్ని దేశాలలో పాముల్ని ఆహారంగా తింటారు. పాము కాటు వేయటం ద్వారా తన కోరలతో ఏర్పరచిన గాయాన్ని పాముకాటు అంటారు. పాముకాటు విషపూరిత మైనది. అయితే పాము జాతుల యొక్క అధిక భాగం విషపూరితం కానివి ఉన్నాయి. సాధారణంగా ఇవి విషంతో కంటే అదుముట ద్వారా వేటాడిన ఆహారాన్ని చంపుతాయి, విష పూరిత పాములు అంటార్కిటికా మినహా ప్రతి ఖండంలోను కనబడతాయి. పాములు తరచుగా వేట పద్ధతిగా వాటి ఆహారాన్ని కరుస్తాయి, కానీ ఇతర ప్రాణుల నుంచి రక్షించుకునేందుకు తమను వేటాడే వాటిని కూడా కరుస్తాయి. అన్ని పాముకాట్ల యొక్క అత్యంత సాధారణ లక్షణాలు అధిక భయం, కలవరం, మానసిక అస్థిరత్వం, ఈ లక్షణాలు వికారం, వాంతులు, అతిసారం, తల తిరుగుట, మూర్ఛ, గుండె వేగంగా కొట్టుకోవడం, చల్లని, తడి గల చర్మం వంటి వాటికి కారణం కావచ్చు. పాము కాటుకు గురైన రోగికి ముందు ధైర్యం చెప్పాలి. విషసర్పం కాటుకు గురైనప్పుడు నోటివెంట నురుగు, చూపు రెండు దృశ్యాలు కనిపించడం, తలనొప్పి, తల తిరుగుడు వం టి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ప్రి పెరాల్టిక్, పెరాల్టిక్ లక్షణాలుగా విభజిస్తారు. ఈ లక్షణాలు కనిపిస్తే రోగికి యాంటీ వెనమ్ డోసు ఇవ్వాలి. చాలా ప్రాంతాల్లో పాము కాటు విషానికి సరైన విరుగుడు చికిత్స అందుబాటులో లేకే బాధితులు పెరుగుతున్నారు. వ్యక్తిని ప్రశాంతంగా ఉంచాలి. తీవ్రమైన ఒత్తిడి చర్యల వలన రక్త ప్రవాహం పెరుగుతుంది, వ్యక్తి దెబ్బతినే ప్రమాదం ఉంది. గాయపడిన వ్యక్తి భయాందోళనలకు, కలవర పాటుకు గురి కాకుండా సానుకూలంగా ధైర్యం చెప్పాలి. రవాణా ఏర్పాట్ల కోసం, సమీపం లోని ఆసుపత్రి అత్యవసర గది కోసం "కాల్ ఫర్ హెల్ప్"కు ఫోన్ చేయాలి. సాధారణంగా అన్ని ప్రాంతాల ఆసుపత్రులలో తరచుగా పాము విషానికి విరుగుడు మందు ఉంటుంది. గుండె, శరీరం యొక్క ఇతర అవయవాలకు పాముకాటుకు గురైన అంగం నుండి రక్త సరఫరాను తగ్గించేందుకు పాముకాటుకు గురైన అవయవము గుండె స్థాయికి క్రింద ప్రయోజనాత్మక స్థానంలో ఉంచేందుకు కచ్చితంగా ప్రయత్నించాలి. అమెరికన్ మెడికల్ అసోసియేషన్, అమెరికన్ రెడ్ క్రాస్ సహా అనేక సంస్థలు పాముకాటును సబ్బు, నీటితో శుభ్రం చేయ వచ్చునని సిఫార్సు చేశాయి. పాముకాటుకు గురైన వ్యక్తికి తినేందుకు లేదా తాగేందుకు ఏమీ ఇవ్వకూడదు. ముఖ్యంగా వినిమయ మద్యం ముఖ్యమైనది. ఇది ఉద్రేకాన్ని పెంచి విషాన్ని రక్తనాళాలలో వేగంగా కలిసేలా చేస్తుంది. ప్రత్యేకంగా వైద్యుని ఆధ్వర్యంలో మినహా ఉత్ప్రేరకాలు లేదా నొప్పి మందులు ఇవ్వకూడదు. కాటుకు గురైన అవయవమును బిగుతుగా చేసి వాపుకు గురి చేయగల వస్తువులను లేదా దుస్తులను తొలగించాలి (వలయాలు, కంకణాలు, గడియారాలు, పాదరక్షలు, మొదలైనవి). సాధ్యమైనంత వరకు వ్యక్తిని మాట్లాడకుండా నిశ్శబ్దంగా ప్రశాంతంగా ఉంచండి. కరచిన చోట కోయ కూడదు. పాము కరచిన చోట ఉన్న గాయంపై ఒక సిరంజిని ఉంచి వాక్యూం పద్ధతి ద్వారా ఆ గాయం నుంచి రక్తాన్ని పీల్చేలా చేసి విషాన్ని తొలగించు కోవాలి.. పాము కరచిన వెంటనే సిరంజి ద్వారా విషాన్ని తొలగించి నట్లయితే గండం గట్టెక్కినట్లే.

# మధుర గాత్రానికి ప్రతిరూపం

తెలుగు సినీ సంగీతానికి ఒక నిత్యపుష్పంగా వికసించిన గాయకుడు విస్తంరాజు రామకృష్ణ దాసు, తెలుగు ప్రేక్షకులకు "వి. రామకృష్ణ"గా సుపరిచితుడు. మధురమైన స్వరానికి, సున్నితమైన భావాలకు నూరిత గాత్రానికి ఆయన మారు పేరయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా శ్రోతలను తీయటి పాటలతో అలరించి, వేలాది గాన మణులను తెలుగు సంగీత ఖజానాకు అందించారు. ఆయన గాత్రం చల్లని వానలో తడిచిన తొలి చినుకుల లా ఉండేది. ప్రతి పాటా ఓ ఆత్మీయ అనుభూతి, ఒక స్వర యాత్ర. 1947 ఆగస్టు 20న విజయ నగరం జిల్లాలో జన్మించిన రామకృష్ణ చిన్నతనం నుంచే సంగీతంపై అపారమైన మక్కువను పెంచుకున్నారు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకొని, ఆ శిక్షణను అనుభూతిగా మార్చిన అరుదైన గాయకుల్లో ఆయన ఒకరు. సంగీతాన్ని ఆత్మగా భావించిన ఆయన, కేవలం కళా ప్రదర్శనకే కాకుండా, భావ ప్రకటనకు సాధనంగా గానం చేశారు. 1960ల చివరలో సినీ రంగ ప్రవేశం చేసి, తక్కువ కాలంలోనే తన మృదువైన గాత్రంతో సంగీత దర్శకుల మన్ననలు పొందారు. కె.వి.మహదేవన్, రాజన్ నాగేంద్ర, చక్రవర్తి, కోటి వంటి దిగ్గజాలచే అవకాశం పొందిన రామకృష్ణ, అనేక హిట్ చిత్రాల్లో పాడి తెలుగు పాటల పటాన్ని ఆహ్లాదభరితంగా మలచారు. రామకృష్ణ గానం సౌందర్యాన్ని మాత్రమే కాదు, సాహిత్యపు సారాన్ని కూడా ప్రతిబింబించేది. ఆయన పాడిన "చూపులేచి చినుకై తగిలే వేళ" అనే పాటలో ప్రేమలోని సంశయాలను, అమాయకపు ఆకర్షణను ఎంతో మృదువుగా మలిచారు. "ఓ ఊర్వశి కావ్యమూర్తి" అనే పాటలో శృంగార రసానికి కవిత్వపు వర్ణనను గాత్రంలో ప్రతి బింబిస్తూ, శ్రోతలను మైమర పించారు. "కలలే పలుకు తుంటే" అనే పాటలో కలలలోనూ ఊహలలోనూ మాట్లాడే అనురాగాన్ని ఆయన గొంతు స్పష్టంగా పలికించింది. "ఈ కాలమే ఈ పాత నవల" పాటలో కాలప్రవాహాన్ని, భావ వికాసాన్ని, జీవిత పరిమళాన్ని గానరూపంలో ఆవిష్కరించారు. "నిన్ను చూసాక నాకేమైనా అయ్యింది" అనే పాటలో ప్రేమ అనేది ఎప్పుడూ ఊహలకే పరిమితమవుతుందో అనే మనోభావాన్ని, ఎంతో అంతర్ముఖతతో వెలికితీశారు. ఆయన ఆలపించిన పాటల్లో భావం, భాష, బంధం అన్నీ సమపాళ్లలో మిళితమై ఉండేవి. ఘంటసాల ప్రభావం ఉన్నా, ఆ ప్రభావాన్ని అధిగమించి, తనదైన గానశైలితో రామకృష్ణ వినూత్న ప్రతిభను చూపించారు. ఆయన గొంతులో ఉన్న మృదుత్వం, మధ్య శ్రుతిలోని మెలకువ, తక్కువ గమకాలతో ఎక్కువ భావాన్ని పలికించే శక్తి ఆయన గానానికి ప్రత్యేకతను కలిగించింది. "చిత్రమైన భావాలు" వంటి తక్కువగా ప్రసిద్ధి చెందిన పాటలు కూడా ఆయన గాత్రంలోని లోతును, తేజస్సును వెల్లడించాయి. భక్తి గీతాలలోనూ ఆయనకున్న పట్టు అసాధారణం. "హర హర శంకర", "శివ శివ శివ భోజనానంద" వంటి గీతాలు ఆధ్యాత్మికతను శ్రోత గుండెల్లో నాటే స్వరంగా మారాయి. రామకృష్ణ గాత్రంలో భక్తిరసం ఓ వేదగానంలా ప్రతిధ్వనించింది. గంభీరత, శాంతి, నిబద్ధతతో కూడిన స్వరం ఆలయ గర్భగుడిలో వినిపించే శాంతస్వరంలా ఉండేది. తాతామనవడు, భక్తతుకారాం, శారద, కృష్ణవేణి, అల్లూరి సీతారామరాజు, ముత్యాల ముగ్గు, అందాల రాముడు, భక్త కన్నప్ప, దాన వీర శూర కర్ణ, మహాకవి క్షేత్రయ్య, అమర దీపం, శ్రీమద్ విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర, శ్రీషిర్డీ సాయిబాబా మహత్యం, బలిపీఠం, గుణవంతుడు, కరుణా మయుడు లాంటి చిత్రాల్లో ఆయన పాడిన పాటలు నిత్య జ్ఞాపకాలే. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, కృష్ణ, మురళీమోహన్ లాంటి అగ్రతారల చిత్రాల్లో ఆయన గొంతు తమ పాత్రలకు జీవం పోసింది. ముఖ్యంగా శోభన్ బాబు పాత్రల పట్ల ఆయన గానం ఎంతో అనురాగాన్ని కలిగించేది. ఆ పాత్రల్లోని భావోద్వేగాలను ఆయన స్వరం ఆకర్షణీయంగా వెలికితీసింది. "దేవుడే ఇచ్చాడు వీధి", "ఎంతటి రసికుడివో", "వసంత సమీర" వంటి పాటలు ఆ పాత్రల ఆత్మను మనకు వినిపించినట్లు అనిపిస్తాయి. అతని పాటలు మాత్రమే కాదు, జీవిత ప్రవర్తన కూడా గంభీరంగా ఉండేది. మితభాషి, వినయ వంతుడు అయిన రామకృష్ణ తన గాన సాధనను విలాసంగా కాక, భక్తిగా కొనసాగించారు. అనేక పురస్కారాలు, సన్మానాలు అందుకున్నా, ఎప్పటికీ వినమ్రంగా ఉండటం ఆయన వ్యక్తిత్వ విశేషం. 2015 జూలై 16న అనారోగ్యంతో ఈ గాన మధుర స్వరం మూగబోయింది. కానీ ఆయన ఆలపించిన పాటలు తెలుగు సంగీత చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయాయి. గళపరంగా ఆయన మన మధ్య లేకపోయినా, గాత్రంగా మాత్రం ప్రతీ మనసులో ఒక తీయని ఆలాపనగా వినిపిస్తూనే ఉంటారు. వి. రామకృష్ణ ఒక గాయకుడు మాత్రమే కాదు %-% ఒక స్వరం. ఆ స్వరం మౌనంగా పలికిన భావాలకు శబ్దం ఇచ్చింది. ఆ గాత్రం తీయని అనుభూతికి రూపం ఇచ్చింది. తెలుగు గాన పరంపరలో ఆయన స్థానం శాశ్వతం. ఆయన పాటలు పల్లకిలో కూర్చుని, భావాల పయనంలో తీసుకెళ్లే లాంటి ప్రయాణం. ఆయన్ని మరచి పోవడం సాధ్యం కాదు %-% ఎందుకంటే ఆయన గానం మనల్ని తడిపించిన వర్షం, మన హృదయాన్ని తాకిన తంతి.

## చర్మరోగ నివారిణి 'నఖ రంజని'

గోళ్ళకు రంగును కలిగించే గోరింటాకు "నఖరంజని" అని పేరు. ఆషాడంలో గోరింటాకు పెట్టుకునే ఆచారం అనాదిగా ప్రబలంగా ఉంది. ఆయుర్వేద శాస్త్ర ప్రకారం గోరింట మంచి మూలిక. దాని ఆకులే కాదు... పూవులు, వేళ్ళు, బెరడు, విత్తనాలు, గింజలు, ఓషధ గుణాలు కలిగి ఉంటాయి. హన్నొటాన్నిక్ ఆసిడ్తో కూడి ఒకరకమైన చిరువిషం ఉంటుంది. గింజలో చమురుంటుంది. పూలతో అత్తరు, వాసన నూనె తయారు చేస్తారు. ఆకు నూరి ముద్దలో నిమ్మరసం కలిపి అరికాళ్ళకు పెట్టుకుంటే అరికాళ్ళ మంటలు, నొప్పులు తగ్గుతాయి. నూరిన ముద్దతో తెల్ల గుగ్గిలము కలిపి నుది టికి పట్టిస్తే తలనొప్పి తగ్గగలదు. ఈ మందును మశూచి బాధితుల పాదాలకు పట్టిస్తే, రోగుల కళ్ళలో అమ్మవారు పోయే దని చెపుతారు. ముద్దతో కీళ్ళనొప్పులు మటుమాయం అవుతాయి. ఆకుల నుండి తయారు చేసిన మలామా గాయాలను, కురుపులను మాన్పుతుంది. బెణుకులు, వాపులు, కషాయంతో కాపడం వల్ల తగ్గు తాయి. దీనిని పుక్కిట పెడితే నోటిలో పుండ్లు తగ్గుతాయి. గోరింట పువ్వులతో. నింపిన గుడ్డ సంచిని తలగడగా పెట్టుకుంటే మంచి నిద్ర కలిగిస్తుంది. గోరింటాకు ముద్దను గోళ్ళకు పెట్టుకోవడం వలన చక్కని రంగు కలిగిం చడమే కాక, వ్యాధుల బారి నుండి కాపాడుతుంది. గోరింటకు శరీరం లోని వేడిని తగ్గించే శక్తి ఉంది. గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెను వాడడం చిట్కా వైద్యంలో ఉన్నదే. కేవలం ఆషాఢం లోనే కాదు. శుభకార్యాల సందర్భాలలోనూ గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు సూచిస్తారు. గోరింటాకు ధారణ తెలుగు పడుచులలో విధివిధాయక కృత్యమైన్నది. అరికాళ్ళలో నూరిన ముద్ద చుక్క పెట్టుకుని, అది బాగా పట్టినట్లయితే అయిదవతన వృద్ధియని, బాగా పండితే భర్త ప్రేమ అధికమవుతుందని విశ్వాసం. ఆషాఢంలో మెట్టింటి నుండి పుట్టింటికి చేరుకునే కొత్త పెళ్ళి కూతుళ్ళు, పుట్టింట ఉన్న మనసు మెట్టినింటి ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ, గోరింటాకు పెట్టుకోవడం అనాదిగా ఆచరణలో ఉంది. జ్యేష్ట మాసంలో మొదలైన వర్షాలు ఆషాఢం వరకు ఊపందుకుంటాయి. అలా ఆడపడుచులు ఎక్కువగా వర్షాలలో తడవడం కద్దు. ఇక పొలం పనులు చేసుకునే వారు నిత్యం కాళ్ళు, చేతులు తడపకుండా ఉండలేరు. అలా చర్మ వ్యాధులు రావడం, గోళ్ళు దెబ్బ తినడం సహజం. అందుకే ఈ ఉపద్రవ నివారణకు గోరింటాకు కన్నెల నుండి వృద్ధుల వరకు ధారణ నిత్యకృత్యంగా మారింది. గోరింట ఆకును కాచు, చింత పండు, నిమ్మరసంతో మెత్తగా నూరి, మగపి ల్లలు, ఆడపిల్లలు, స్త్రీలు చేతి వేళ్ళకు, పారా ణిగా పాదాలకు పెట్టు కుంటారు. తద్వారా చర్మం, గోళ్ళు చిక్కని ఎర్రని రంగుతో శోభాయమానం అవుతాయి. కృత్రిమమైన రసాయనిక పదార్థాలతో తయారైన గోళ్ళరంగు కంటె గోరింటతో చేసుకున్న ముద్దతో పాత పద్ధతిని విడనాడకుండా ఉండాల్సిన అవస రాన్ని ప్రస్తుత తరుణంలో గుర్తెరగాలి. ఆషా ఢంలో గోరింటాకు పెట్టుకొమ్మన్నారని, ఎక్కడ పడితే అక్కడ దొరికే కోన్లమీద ఆధార పడడం మంచిది కాదు. అది శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపురంగు ఏర్పడుతుంది.



## అంతర్జాతీయ పరుగు పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన రామచంద్రపురం వాసి


**జస్వంత్ కు మంత్రి సుభాష్ అభినందనలు**



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** నేపాల్ లోని రంగశాల స్టేడియంలో ఈనెల 11 నుంచి 15 వరకు జరిగిన ఇండో- నేపాల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2025 3 వేల విభాగం పరుగు పోటీల్లో రామచంద్రపురం విద్యార్థి మేడిశెట్టి జస్వంత్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు హర్షం వ్యక్తం చేశారు.నేపాల్ లో ఉన్న జస్వంత్ కు ఫోన్ చేసి మంత్రి సుభాష్ ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో మెడల్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. ఆర్థిక ఇబ్బందులతో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జస్వంత్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇటీవల మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం, ఇతర పోషకాహార వస్తువులు అందించిన సంగతి తెలిసిందే. రామచంద్రపురంకు చెందిన జస్వంత్ ఇటీవల జరిగిన12 వ ఓపెన్ నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పరుగు పోటీల్లో 3000 మీటర్ల విభాగంలో కూడా గోల్డ్ మెడల్ సాధించి ఖ్యాతి గడించాడు.ప్రస్తుతం అంతర్జాతీయ పోటీల్లో కూడా బంగారు పతకం సాధించి రామచంద్రపురంకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చాడని అన్నారు. ఈ సందర్భంగా జస్వంత్ ను ప్రోత్సహిస్తూ మంత్రి సుభాష్,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు చరవాణి ద్వారా జస్వంత్ కు అభినందనలు తెలియజేసి ప్రశంసలు కురిపించారు. అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రామచంద్రపురంకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం పట్ల అందరికీ గర్వకారణం అన్నారు.ఈ సందర్భంగా జస్వంత్ కు మంచి శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయికి తీసుకొచ్చిన కోచ్ కె.నాగార్జున ను,జస్వంత్ కుటుంబ సభ్యులను మంత్రి సుభాష్ తో పాటు పలువురు అభినందించారు.

## ముస్లింల అభ్యున్నతికే జె ఏ సి...

**కన్వీనర్ ఇబ్రహీం షరీఫ్...**




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట ముస్లిం ల అభివృద్ధి కి జె ఏ సి కృషి చేస్తుందని మండపేట ముస్లిం జె ఏ సి కన్వీనర్ సయ్యద్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు.మండపేట విజయలక్ష్మి నగర్ అక్సా మశీదులో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జె ఏ సి కన్వీనర్ సయ్యద్ ఇబ్రాహీం షరీఫ్ మాట్లాడుతూ జె ఏ సి ప్రారంభదశలో ఉందన్నా రు. రాబోయే రోజుల్లో ముస్లింల అభివృద్ధి కి కృషి చేస్తామని పేర్కొన్నారు.పట్టణంలోని ముస్లింలందరు జె ఏ సి కి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జె ఏ సి జమాత్ (సంఘాలు) రాజకీయలకు అతీతంగా పని చేస్తుందని స్పష్టం చేశారు.మండపేట హానఫీ అహలే సున్నత్ వల్ జమాత్ జమియా మస్జిద్ అధ్యక్షులు అతావుర్ రెహమాన్ మాట్లాడుతూ పట్టణంలో ముస్లింలందరు ఏకతాటి పై ఉంటూ జె ఏ సి అభివృద్ధికి సహకరించాలని కోరారు.వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ రబ్బానీ మాట్లాడుతూ జె ఏ సి ద్వారా ముస్లిం సమాజానికి మంచి చేయడానికి తమంతా కలసి ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.జిల్లా నూర్ బాషా సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రాహీం మాట్లాడుతూ అందరు కలసి భాగస్వాములు కావడం చాలా సంతోషదయకమైన విషయం అన్నారు. చిన బాదుల్లా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం కోసం ఎన్నో ఎళ్ళ నుండి ఎదురు చూస్తున్నాని పేర్కొన్నారు. రెహమాన్ త్రైఅలం కలసి లోగో ను అవిష్కరించారు. వక్ఫ్ చట్టం ఎవరికి చుట్టం పుస్తకాన్ని షేక్ మౌలానా అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హానఫీ అహలే సున్నత్ వల్ జమాత్ జామియా మస్జిద్ కమిటీ కార్యదర్శి ఎండి కరీం (ఖాదరి),ఫారుఖ్ అలీ,అమీనా మస్జిద్ ప్రెసిడెంట్ ఎండి రహీం, హంజా మస్జిద్ కమిటీ అధ్యక్షులు అర్షి,షేక్ మౌలాలీ, వైసిపి మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు షేక్ గౌస్ మొహిద్దిన్ ,మెకానిక్ కరీం, షేక్ బిలాల్, షేక్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.


## న్యూ లైఫ్ అనాధ ఆశ్రమంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణి




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పట్టణ ముచ్చిమిల్లి గ్రామము నందు తలారి అలెగ్జాండర్ ప్రిస్కిల్లా ఆధ్వర్యం లో నిర్వహించబడుతున్న జె.ఎం.బి న్యూ లైఫ్ సెంటర్ లో మానసిక, శారీరక వికలాంగుల మరియు అనాధాశ్రమం నందు విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం పట్టణ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.వి.వి.ఆర్ రాజు ప్రధాన అతిథిగా పాల్గొని జె.యం.బి.న్యూ లైఫ్ సెంటర్ సంస్థ వారు నిర్వహించే కార్యక్రమాలను దగ్గర ఉండి పరిశీలించి నిర్వాహకులను ప్రశంసించారు.ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి కమిషనర్ కె.వి.వి.ఆర్ రాజు మాట్లాడుతూ సమాజంలో నా అనువారు సహితం పట్టించుకోక, విడిచి పెట్టేసిన ఈ పిల్లలను చేరదీసి సొంత బిడ్డలుగా భావించి నాణ్యమైన ఆహారం అందిస్తూ చక్కటి సదుపాయాలను కల్పిస్తూ, పరిశుభ్రత గల వాతావరణం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రశంసిస్తూనే అంగవైకల్యం అనే భావనను మనసులో పెట్టుకోక భగవంతుడు మనకిచ్చిన జీవితాన్ని విలువైనదిగా గ్రహించి చదువు మీదనే దృష్టి పెట్టి ముందుకు సాగిపోవాలని, ఇంత చక్కటి ఆధ్యాత్మిక వాతావరణం కలిగిన ఈ ఆశ్రమాన్ని ఉపయోగించుకోవాలని హితవు పలికారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పట్టణ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.వి.వి.ఆర్ రాజు చేతుల మీదుగా నూతన పుస్తకాలు, గొడుగులు,ఆట వస్తువులు,అంధులకు కేన్ స్టిక్స్,చెవిటి వారికి వినికిడి పరికరాలు తదితర అవసరమైన వస్తువులను ఉచితంగా పంపిణీ చేయగా కార్యక్రమంలో హాజరైనా పిల్లలు మరియు సిబ్బంది అందరూ హర్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ లెవెల్ అధికారులు శిక్షణా తరగతులు...

### పరిశీలించిన వైసిపి నేత యారమాటి...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట అసెంబ్లీ నియోజకవర్గం (48) ఓటర్ నమోదు అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలక్టర్ పి.కృష్ణమూర్తి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం 15-7-2025 న ఆయన ఆదేశాలు మేరకు మండపేట పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ పరిధిలో ఉన్న 64 నుండి 109 వరకు గల పోలింగ్ స్టేషన్ లకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు సహాయ ఓటరు నమోదు అధికారి ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.ఎ.మెహర్ బాబా ఆధ్వర్యంలో ఎన్నికల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. న్యూఢిల్లీ వెళ్ళి శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ ఏడిద సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నాగం నాగ శివ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా తరగతులలో వైఎస్ఆర్సీపీ నియోజకవర్గం ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు హాజరై శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. వెంకన్నబాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా బూత్ లెవెల్ అధికారుల పాత్ర చాలా కీలకమని ఈ శిక్షణా తరగతులు వల్ల పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పడుతుంది కావున ఏకాగ్రతతో అవగాహన చేసుకుని ప్రజల వద్దకు వెళ్ళి కొత్త ఓట్లు నమోదు, చేర్పులు, మార్పులు గురించి అవగాహన కల్పించే విధంగా సిద్ధం కావాలని తెలిపారు. ఎన్నికల విధులు, బాధ్యతలు, ఫారం-6, 6 ఏ, 7, 8, 9, 10, 11, 11ఏ, 11బి, 12, 13 14 లపై శిక్షణ ఇచ్చారు. ఎన్నికల కమీషన్ నుండి వచ్చిన గూగుల్ లింక్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ, ధ్రువపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్యాలయపు సిబ్బంది, 64 నుండి 109 వరకూ ఉన్న పోలింగ్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత విలువలు విద్యార్థి దశలోనే నేర్చుకోవాలి

**పాఠశాల నుండి కళాశాలకు వచ్చిన జూనియర్లకు ఘన స్వాగతం పలికిన సీనియర్లు**

**ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న డి.ఎస్.పి రఘువీర్, ఎం.ఈ.ఓ సూర్యనారాయణ**




**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్, రిపోర్టర్ :** పదవ తరగతి విద్యను పూర్తి చేసుకుని పాఠశాల నుండి కళాశాలకు ఉన్నత విద్య నిమిత్తం వచ్చిన విద్యార్థుల మనసుల లోని ఆందోళన, భయాన్ని తొలగించడానికి రాయవరం లోని విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లిడి శేష వేణి ఆద్వర్యంలో విజ్ఞాన్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు స్వాగతం పలుకుతూ కళాశాల ప్రాంగణంలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విజ్ఞాన్ విద్యాసంస్థల గౌరవ అకడమిక్ సలహాదారులు, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ, విజ్ఞాన్ విద్యాసంస్థలలో మంచి విజయాలు సాధించిన మీ సీనియర్ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని,మనసులోని ఆందోళనలను విడిచిపెట్టి, అంతకుమించి విజయాలు ఫ్రెషర్స్ గా చేరిన విద్యార్థులు సాధించాలని సూచించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రపురం డి.ఎస్.పి బి.రఘువీర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి దశ, పాఠశాల నుండి కళాశాలకు చేరి ఒక క్రొత్త అనుభూతిని ఇస్తుందని, ఈ దశలో విద్యార్థి తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తన భవిష్యత్తు,జీవితం ముడిపడి ఉంటుందని వివరించారు, ఈ ప్రాయంలో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తమ విద్యాబుద్ధులు ఉండాలని ఆయన సూచించారు. గత ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందించి, ప్రోత్సహించారు. అనంతరం రాయవరం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. సురేష్ బాబు విద్యార్థులకు సూచనలు చేస్తూ,జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోని యవ్వన ప్రాయంలో మంచి నడవడిక, ఆదర్శవంతమైన ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థులకు వివరించారు. మరొక ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయవరం మండల విద్యాశాఖాధికారి వై సూర్యనారాయణ మాట్లాడుతూ, చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని, విద్యలో ఆరోగ్యకరమైన పోటీతత్వం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లిడి శేష వేణి,విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి, వి.ఎస్.ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మల్లిడి సతీష్ రెడ్డి, సి.ఆర్.టి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ తేతలి సుబ్బిరెడ్డి, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ త్రివేణి,కుతుకులూరు హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు పులగం నాగిరెడ్డి దంపతులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ,విద్యార్థులు,తదితర సహాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఇంటింటా ప్రచారం

**: మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు నవీన్ పాల్గొనిన "తొలి అడుగు" కార్యక్రమం**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట, జూలై 15: రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటా తిరిగే ప్రచార కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేటలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మరియు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగూరి నారాయణ, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నేతృత్వంలో శెట్టిబలిజిపేట ప్రాంతంలో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. "తొలి అడుగు" కార్యక్రమం కింద రాష్ట్రంలో ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు. ఒకే ఏడాది కాలంలోనే రాష్ట్రానికి అభివృద్ధి పునాదులు వేసాం. ప్రజల మద్దతుతోనే మరింత వేగంగా ముందుకు సాగుతున్నాం," అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, "నియోజకవర్గఅభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాం. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నాం. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది," అని వివరించారు.ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి, వాటిని "మై టీడీపీ" యాప్ ద్వారా నమోదు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్లు అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, ఉంగరాల రాము, రాష్ట్ర టీడీపీ కార్యదర్శులు ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్యదొర, మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, కూటమి పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన పలివెల సుధాకర్...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్‌తో కలసిన ఏడిద పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు,దలిత నేత పలివెల సుధాకర్. అలాగే కూటమి ప్రభుత్వా అక్రమ అరెస్టుతో జైల్లో వేధింపులకు గురై బెయిల్ పై బయటకు వచ్చిన బాపట్ల మాజీ ఎంపీ నందిగామ సురేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలివేల సుధాకర్ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ ఏడాదికే కూటమి పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, భవిష్యత్తులో రాష్ట్రంలో జగన్ సీఎం, మండపేట ఎమ్మెల్యేగా తోట త్రిమూర్తులు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## నేతాజీ విద్యార్థి దివ్యశ్రీకి కూచిపూడిలో రాష్ట్ర ప్రథమ స్థానం



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్): మండల పరిధిలో చెముడులంక నేతాజీ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న గుండుబోగుల దివ్యశ్రీ కూచిపూడి లో మంచి ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను అబ్బురపరచడంతో రాష్ట్ర ప్రథమస్థానం కైవసం చేసుకుంది. ఈనెల 10వ తారీఖు నుండి 13వ తారీకు వరకు విశాఖపట్నంలో జరిగిన నాట్యరవళి సంగీత, నృత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 36వ ఆలిండియా క్లాసికల్ అండ్ ఫోక్ డ్యాన్స్ పోటీల్లో గుండుబోగుల దివ్యశ్రీ చిన్న వయస్సులో కూచిపూడిలో మంచి ప్రతిభ కనబరచి ప్రేక్షకులను అబ్బురపరచడంతో రాష్ట్ర ప్రథమస్థానం కైవసం చేసుకుంది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో నేతాజీ పాఠశాల కరస్పాండెం తుమ్మ శ్రీనివాసు, ప్రిన్సిపాల్ టి. అరుణ, దూలం స్వామి, సిద్ది రెడ్డి సూరిబాబు, మద్దూరి ప్రసాద్, రాజశేఖర్, పోలావతి, సుంకర దుర్గ, పలువురు ఉపాధ్యాయులు** అభినందించారు.

# పసలపూడి ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక బృందాల తనిఖీలు

**ప్రతి జిల్లాకు అధికారులతో తనిఖీ బృందాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం**

**హోల్ సేల్ డీలర్లు జిల్లా దాటి ఎరువులను సప్లై చేయరాదు**

**కృత్రిమ కొరతలు సృష్టించి రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు**

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం పసలపూడి గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం, అగ్రికల్చర్ కమిషనర్ కార్యాలయం నుండి తనిఖీలు నిమిత్తం నియమించబడిన, అధికారుల బృందం ఎరువులు,పురుగుమందుల దుకాణాల పై దాడులు నిర్వహించారు, పసలపూడి గ్రామంలోని శ్రీ విజయ ఎంటర్ ప్రైజెస్ హోల్ సేల్ ఎరువుల షాపు నందు తనిఖీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎ.డి.ఎ ఎల్.వి మధు, విజిలెన్స్ సిఐ డి.వి సతీష్ కుమార్ తనిఖీలు నిర్వహిస్తూ,రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు,అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, దానికోసం రాష్ట్రంలోని ప్రతి జిల్లా కు తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తుందని తెలిపారు, దుకాణం లోని స్టాక్ రిజిస్టర్ లు, బిల్లు పుస్తకాలు,పరిశీలించి ఎరువులు ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల నుంచి వచ్చినవేనా ? లేక నకిలీవా.? అనే కోణంలో గొడౌన్ లో ఉన్న ఎరువుల బస్తాలు, పురుగు మందులను తనిఖీ చేసారు, హోల్ సేల్ డీలర్ల ద్వారా జిల్లా దాటి ఎరువులను సప్లై చేయరాదని ఆదేశాలు జారీ చేస్తూ, జిల్లా లోని ప్రతి గ్రామంలోనూ, రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని, ముఖ్యంగా ఎరువులను దాచిపెట్టి, స్టాక్ లేదనే కారణం చూపి,కృత్రిమ ఎరువుల కొరతలు సృష్టించి, తనిఖీలలో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రతి గ్రామంలోనూ తనిఖీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు సబ్ డివిజన్ ఇన్చార్జ్ ఎ.డి.ఎ, రాయవరం మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ గారు, విస్తరణ అధికారి శివ శంకర్ పాల్గొన్నారు.



# ఉప్పాడ తీరప్రాంతం కోత నివారణకు శాశ్వత పరిష్కారం

## రూ. 323 కోట్లతో రక్షణ గోడ నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా : ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ పార్లమెంటు పరిధి, పిఠాపురం నియోజకవర్గంలో ఉప్పాడ తీర ప్రాంతం కోత నివారణకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుందని, రూ. 323 కోట్ల వ్యయంతో శాశ్వత ప్రతిపాదికన రక్షణ గోడ నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసినట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సముద్ర అలల కారణంగా ఉప్పాడ తీర ప్రాంతం క్రమేపి క్షీణించిపోతుందన్నారు, మూడు దశాబ్దాలుగా ప్రతి యేటా సగటున 1.23 మీటర్లు మేర కోతకు గురవుతుందగా, ఒక్క 2017-18 ఏడాదిలోనే 26.3 మీటర్లు కోతకు గురైందన్నారు. దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ,నేమం, అమీనాబాద్, సుబ్బంపేట, కొమరగిరి తదితర మత్స్యకార గ్రామాల ప్రజల జీవనోపాధిపై తీవ్రంగా ప్రభావం చూపుతుందన్నారు. దీంతోపాటు కోత కారణంగా రోడ్లు ధ్వంసమై రాకపోకలు స్తంభించిపోతున్నాయని తెలిపారు. తీర ప్రాంత కోత నివారణకు శాశ్వత పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో కేంద్ర హెూంశాఖ ప్రతినిధులను కలిసి చర్చించడంతో పాటు ఈ ఏడాది మార్చి 17న నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కి లేఖ రాయడం జరిగిందన్నారు. కోత వల్ల ఎదురవుతున్న నష్టాలను లేఖలో సుదీర్ఘంగా వివరించడంతో పాటు, రక్షణ గోడ నిర్మాణానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కి అందజేసిన ప్రాజెక్ట్ రిపోర్ట్ ను తక్షణం ఆమోదించాలని



కోరడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన కేంద్రం ప్రతిపాదనలను చెన్నైలోని నేషనల్ సెంటర్ ఫర్ పోస్టల్ రీసెర్చ్ కు పంపించగా రూ. 323 కోట్ల వ్యయంతో టెట్రాపాడ్ ల ఆధారంగా శాశ్వత రక్షణ గోడ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. ఈ ప్రతిపాదనలు ఆమోదించేందుకు ఈనెల 30న ఢిల్లీలో కేంద్ర హెూం శాఖ కార్యదర్శి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం కానుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## వీడియో జర్నలిస్ట్ సుమన్ కు ఆర్థిక సాయం అందజేసిన ఏపీడబ్ల్యుజేఎఫ్....



**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** సీనియర్ వీడియో జర్నలిస్టు మల్లాడి సుమన్ కు ఇటీవల తీవ్ర కాలు ఇన్ఫెక్షన్ జరిగి ప్రస్తుతం కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. మొదటి సర్జరీ విజయవంతంకాగ మరో సర్జరీ కొన్ని రోజుల తర్వాత చేస్తారని ట్రస్ట్ ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మంగళవారం ట్రస్ట్ ఆసుపత్రికి వెళ్లి సుమన్ పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, నిన్న మొన్నటి వరకు అందరితో చురుగ్గా ఉండే వీడియో జర్నలిస్ట్ సుమన్ కుడికాలు పూర్తిగా ఇన్ఫెక్షన్ తో ఉందని, సరైన సమయానికి ఆసుపత్రిలో చేరడంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు. సుమన్ పూర్తిగా బెడ్ కు పరిమితం కావడంతో అనేక ఇబ్బందులు ఉంటాయని సుమన్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు దూళ్ళ శ్రీధర్, సత్య, పురె త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నైపుణ్యాభివృద్ధి దినోత్సవం యువశక్తికి డిజిటల్ శక్తి



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఎం ఎస్ ఎన్ క్యాంపస్ కాకినాడలో జాతీయ నైపుణ్యాభివృద్ధి దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సంవత్సరం 2025లో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ దినోత్సవానికి కేంద్రంగా ఈసారి తీసుకున్న థీమ్: "యువశక్తికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) మరియు డిజిటల్ నైపుణ్యాల ద్వారా శక్తినివ్వడం". ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి మాట్లాడుతూ,ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు అనుబంధ సామర్థ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. మన విశ్వవిద్యాలయం విద్యార్థులను విద్యతో పాటు నైపుణ్య ప్రాతిపదికన కూడా మెరుగుపరిచే కార్యక్రమాలను నిర్వహిస్తోంది, అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాధామాధవి మరియు మనోజ్ దేవ విద్యార్థులతో ముఖాముఖి జరిపి, వారి భవిష్యత్తు కెరీర్‌ల కోసం ఏ నైపుణ్యాలు అవసరమో చర్చించి తగిన మార్గదర్శనం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, తాము కోరుకునే రంగాలలో నైపుణ్యాభివృద్ధి కోసం విలువైన అంశాలను తెలుసుకున్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి నిరంత శోధన ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాయి అని తెలిపారు.

## జర్నలిస్టులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం...

.బాదం బాలకృష్ణ..





**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్** ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని మాజీ లైన్స్ గవర్నర్, లైన్స్ లీడర్షిప్ సెంట్రల్ చైర్మన్ బాదం బాలకృష్ణ పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా మాజీ లైన్స్ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీ రావు 80వ జన్మదినం సందర్భంగా కాకినాడ విముక్తి కాలనీలోని పేదలకు వస్త్ర దానం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. సఖి లైన్స్ క్లబ్, కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బాదం బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా అక్కడ నివసిస్తున్న పేదలకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ ద్వారానే మనిషి మంచి మార్గంలో నడవగలరని ఆయన అన్నారు. బాబూజీరావు పశ్చిమగోదావరి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో అందరూ నడిచి ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు పాల్గొనాలని ఆయన అన్నారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న లైన్స్ సఖి క్లబ్ సభ్యులు అభినందియులని అన్నారు. సమాజంలో జర్నలిస్టులు వార్తలు రాయడమే కాకుండా సేవా కార్యక్రమాలు పాల్గొనడం ప్రత్యేకతను చాటిందని బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సఖి సభ్యులు, డి సునీత, ఎన్ నాగలక్ష్మి, కే విజయలక్ష్మి, సిహెచ్ సావిత్రి, లక్ష్మీ కుమారి, వెంకటలక్ష్మి, ఉమాదేవి, మధురవాణి, ఎంకే అన్నపూర్ణ,, కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగా వెంకట శివరామకృష్ణ, గునిపే శోభన్ బాబు, యనమదల రాజేష్, రాట్నాడు శ్రీనివాస్, కొండబాబు, పాల్గొన్నారు

# రాష్ట్రంలోనే జిజిహెచ్ అగ్రస్థానంలో నిలవాలి

### ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ రావు...

### సుమారు రూ.78.77 లక్షల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభం...జిల్లా కలెక్టర్...

**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ షన్మోహన్ సగిలి, రాష్ట్ర ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజారోగ్య రంగం మరింత బలోపేతం కావాలంటే ఇటువంటి అభివృద్ధి పనులు అవసరం. కాకినాడ జిజిహెచ్ రాష్ట్రంలోనే అగ్రస్థానం దక్కించుకోవాలి అనేది మనందరి ఆకాంక్షన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి మాట్లాడుతూ ప్రముఖ సంస్థల సిఎస్ఆర్ నిధులతో న్యూరాలజీ, పుల్మనాలజీ,, ప్రైవేంటీవ్ ఆంకాలాజీ విభాగాల్లో అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలుకు ఓ ఎన్ జీ సి రూ.50 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అలాగే ఓపి షెడ్ పునరుద్ధరణకు ఓఎన్‌జిసి రూ.4.75 లక్షలు, న్యూరో ఓపి షెడ్ నిర్మాణానికి యూనివర్సిటీ ఆఫ్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.16.85 లక్షలు, ప్రివెంటివ్ ఆంకాలజీ విభాగం షెడ్ నిర్మాణానికి జెమినీ ఎడిబుల్స్ రూ.1లక్ష మంజూరు చేశాయని మొత్తం రూ.78.77 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టి నట్లు వివరించారు. ఈ అభివృద్ధి పనుల వల్ల మెరుగైన పేషెంట్ కేర్ ఆధునిక పరికరాలు, సదుపాయాల వల్ల వైద్య సేవల నాణ్యత పెరుగుతుందన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పునరుద్ధరించిన ఓపి షెడ్‌లు, కొత్త విభాగాలు ఆసుపత్రి సేవలను విస్తరిస్తాయని తెలిపారు. సంస్థల సామాజిక బాధ్యతకు ప్రతిరూపం: పాల్గొన్న సంస్థల సహకారం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను చాటిచెబుతోందని చెప్పారు. సిఎస్ఆర్ నిధులను సమకూర్చడంలో కలెక్టర్ సన్మోహన్ సగిలి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయం అని సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో తమ భాగస్వామ్యం



అందించిన ప్రతి సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఇంటి గంగా రాజేష్, రావు సత్య గోపాల అక్షయ్, విశ్వనాథపల్లి ఉమా మహేశ్వరి, మేకా లక్ష్మణమూర్తి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. శ్రీధర్, మైక్రో బయోలజీ హెచ్ ఓ డి డాక్టర్ పి. వి. ప్రసన్న కుమార్, పేథాలజీ హెచ్ ఓ డి డాక్టర్ రాజ్యలక్ష్మి, బయోలజీ హెచ్ ఓ డి డాక్టర్ శ్రీవాణి, ఫ్రీవెంటీవ్ ఆంకాలజీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రుక్మిణి, అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యమున, నర్సింగ్ సిబ్బంది కల్పన, విజయశ్రీ, హెల్త్ ఇన్స్పెక్టర్ ఏ. గోపాల కృష్ణ, సార్జెంట్ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు జిల్లాకే గర్వకారణం

**వరుసగా మూడుసార్లు అత్యుత్తమ జిల్లా శాఖగా మొదటి స్థానం కైవసం...**



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ లో అత్యుత్తమ రెడ్ క్రాస్ జిల్లా శాఖ గా మరొకసారి పురస్కారాలు పొందడం మన జిల్లాకు గర్వ కారణమని రెడ్ క్రాస్ జిల్లా శాఖ అధ్యకులు మరియు కలెక్టర్ షాన్ మోహన్ సగిలి హర్షం వ్యక్తం చేసారు.ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రెడ్ క్రాస్ శాఖ అధ్యక్షులు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి లో 2021-22 నుండి 2023-24 సం.వరకు వరుసగా మూడు సంవత్సరాలు అత్యుత్తమ జిల్లా శాఖగా కాకినాడ జిల్లా మొదటి స్థానాన్ని గెలుచుకోగా సదరు పురస్కారాలను సంస్థ చైర్మన్ వై.డి .రామా రావు, కోశాధికారి ఎన్ వి వి ఆర్ కె ప్రసాద్ బాబు, కార్యదర్శి కె.శివ కుమార్ నేడు జిల్లా కలెక్టర్ కు అందచేసిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమ జిల్లా శాఖ అవార్డులు ఏర్పాటు చేసినప్పటి నుండి వరుసగా ఏడు సార్లు మన జిల్లా శాఖ రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలబడటం మన జిల్లాకు గర్వకారణమని, మన జిల్లా శాఖ చేస్తున్నటువంటి వివిధ సేవాకార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందాయని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ రామా రావు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని నూతన సేవా కార్యక్రమాల ద్వారా రెడ్ క్రాస్ ప్రతిష్టను ఇనుమడింప చేయడానికి కృషి చేస్తామని తెలియ చేసారు. ఇటీవల రెడ్ క్రాస్ కు సేవలు అందించి గవర్నర్ ద్వారా పురస్కారాలు అందుకున్న కెఎస్పీఎల్, ఓఎన్జీసీ ప్రతినిధులను, శ్రీ సాయి రామ ఫ్రోజెన్ ఫుడ్స్ అధినేత సత్యనారాయణ, ఫిలిం డైరెక్టర్ బి. సుకుమార్ మరియు ఇతర అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియ చేసారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు..

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్** అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 8, 43 డివిజన్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సంవత్సర కాలంగా అభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ దూసుకు వెళుతుందని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల జరిగిన నష్టాలు అన్నిటిని భర్తీ చేసుకుంటూ, ఆర్థిక లోటుపాట్లను సరి చేసుకుంటూ, ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికతో వెళుతున్నామని, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళుతున్నామని ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని, చెప్పినవన్నీ అమలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర పావని తిరుమల కుమార్, బచ్చు శేఖర్, సీకోటి అప్పలకొండ, బోనేపల్లి శ్రీనివాస్, నీలకాయల సన్నీ కిరణ్, సాదే సత్తిబాబు, చొక్కా బాబురావు, నరం శ్రీనివాసరావు, లిఖితపూడి శ్రీధర్ బాబు, తాళ్లూరి కామేష్, సీలం శ్రీనివాస్, పప్పు సూర్యనారాయణ, నక్కా మణికంఠ, బడే శ్రీను, నీల



కాయల శివకుమార్, నమ్మి సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియాలో అడుగు పెట్టేసిన టెస్లా

**ముంబై :** ఎలక్ట్రిక్ కార్ల తయారీలో గ్లోబల్ కంపెనీ టెస్లా భారతదేశంలో నేరుగా కార్ల విక్రయాలు ప్రారంభించింది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్లో టెస్లా తొలి షోరూమ్ ఈ రోజు ప్రారంభమైంది. ఈ షోరూమ్లో, తొలి దశలో, ఇండియాలో, టెస్లా మోడల్ వై కార్లను అమ్మకానికి పెడతారు. టెస్లా కార్ల విడిభాగాలు, చార్జర్లను కూడా విక్రయిస్తారు. బాంద్రా కుర్లా టెస్లా షోరూమ్కు సమీపంలోనే కార్ సర్వీసు సెంటర్ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు గతంలోనే టెస్లా ప్రకటించింది.టెస్లా, భారతదేశంలో అమ్మనున్న తన మొదటి కారు 'మోడల్ వై' ధరలను ప్రకటించింది. మోడల్ వై ఆర్ డబ్ల్యూడి మోడల్ రేటు రూ. 61.07 లక్షలు ు ఎల్ వై ఆర్ డబ్ల్యూడి మోడల్ ధర రూ. 69.15 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. ఇవి, అన్ని టాక్సు ు ఖర్చులు కలుపుకున్న తర్వాత చెల్లించాల్సిన ఆన్-రోడ్ ధరలు. ప్రస్తుతం ఈ కార్లు ఢిల్లీ, గురుగావ్ ు ముంబై నగరాలకు అందుబాటులో ఉన్నాయి. ఈ మోడల్ కార్లను బుక్ చేసుకున్న వాళ్లకు త్వరగా డెలివరీ ఇవ్వడానికి కూడా ఇప్పటికే ఏర్పాట్లు చేశారు.

# క్రైస్తవ స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలి : మోసా అబ్రహాం

**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ రూరల్ తురంగి మహాలక్ష్మి నగర్ పగడాలపేట ప్రాంతాల్లో క్రైస్తవులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించి అప్పగించాలని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కోరింది . ఈ మేరకు స్టేట్ ప్రెసిడెంట్ పాస్టర్ మోసా అబ్రహాం ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు మంగళవారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీను కలిసి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా స్టేట్ ప్రెసిడెంట్ మోసా అబ్రహాం మాట్లాడుతూ 130 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు క్రైస్తవులకు కేటాయించిన స్మశానవాటికలో ఇప్పుడి వరకు సమాధి కార్యక్రమంలో జరుగుతున్నాయని గత 15 సంవత్సరాలుగా పాత సమాధులలో ఎముకులను బయటికి తీసి కొత్త సమాధులను చేస్తున్నామని చింతిస్తూ తెలియజేశారు ఈ సందర్భంలో రూరల్ ఎమ్మెల్యే నానాజీ స్పందించి తూరంగి పంచాయతీ అధికారులకు ఫోన్ చేసి స్థలం విషయంలో వివరాలు కోరారు ఈ విషయంలో సంతోషం వ్యక్తం చేసిన




క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రెజరర్ ఎస్ ప్రభాకర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె మోజెస్ జె పి ఎఫ్ ప్రెసిడెంట్ జాన్ ప్రసాద్ జె పి ఈ ఎఫ్ జాయింట్ ట్రెజరర్ సలగల విజయ్ కుమార్..



# మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దు

**సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల కాలంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా కొందరు కావాలనే ఆర్ అండ్ బి రోడ్ లో రామాలయం ఎదురుగా నిర్మించిన స్వీట్ స్టాల్ విషయంలో సోషల్ మీడియాలో మరియు మీడియాలో కనిపించేందుకు అతి ఉత్సాహాన్ని చూపిస్తున్నారని ఇలాంటి కులమత విభేదాలు రెచ్చగొట్టే దోరణి సరికాదని సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యాలయం నందు రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు.ఇటీవల కాలంలో నిర్మించిన స్వీట్ స్టాల్ శాశ్వతంగా ఉండేది కాదని ఆ స్వీట్స్ స్టాల్ రాబోయే ఆరు నెలల్లో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం వల్ల కటింగ్ లో తొలగించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిపిఐ ఎంఎల్ పార్టీ కష్టం చేసి బ్రతికే వారికి సాయం అడిగినప్పుడు తమ వంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. దేవుడిని అడ్డుపెట్టుకుని కొందరు మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కొందరు రామాలయం వైపు ఉంటే మరికొందరు స్వీట్ స్టాల్ వైపు ఉండి అల్లర్లను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మండల ఎమ్మార్వోను,పోలీస్ అధికారులను,ఆర్ అండ్ బి అధికారులను నేను వివరణ అడగడం జరిగిందని ఆర్ అండ్ బి రోడ్లో రాబోయే రోజుల్లో ఈ స్వీట్ స్టాల్ ను తొలగించడం జరుగుతుందని వారు తెలియజేసారని







అన్నారు.రెవెన్యూ,పోలీస్ అధికారులు స్పందించి మత విద్వేషాలు చెలరేగకుండా పోలీస్ పీకేట్ ను ఏర్పాటు చేసి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. మీడియాలో కనిపించాలని ఒక మహిళ చేస్తున్న అల్లర్లను పోలీసులు కట్టుదిట్టం చేయాలని అన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ ఎప్పుడూ హిందూ మత సాంప్రదాయాలను గౌరవిస్తుందని అన్నారు. రామాలయం ఎదుగా నిర్మించిన స్వీట్ స్టాల్ యాజమాన్యంతో మాట్లాడటం జరిగిందని అందుకు వారు సానుకూలంగా స్పందించి ఆరు నెలల్లో ఈ స్వీట్ స్టాల్ ను మేమే తొలగిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాత స్వీట్ స్టాల్ ను పునర్నిర్మాణం చేసే క్రమంలో ఆర్ అండ్ బి రోడ్ లో మేము నిర్మించుకున్నామని వారు తెలియజేసారని పలివెల అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ఇలాంటి మత విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణిని అంగీకరించరని అన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కమిటీ మెంబర్ నందమూరి చిట్టి స్వామి,మండల అధ్యక్షుడు సిద్దే నాగరాజు, వరధా ప్రసాద్,సిద్దే రామకృష్ణ, దొల్ల పాపారావు,కొండేపూడి ఆదిలక్ష్మి, కణిదల రాధ,కొత్తపల్లి ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తి

– గాడాలలో సుపరిపాలనలో తొలి అడుగు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిపాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మంగళవారం కోరుకొండ మండలం గాడాలలో బొడ్డు వెంకటరమణ చౌదరి, తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఆ కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేస్తే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల రెండో తేదీ నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమంలో నియోజకవర్గంలోని 70 లక్షల ఇళ్లలో పదివేల ఇళ్లకు వెళ్లి, అభివృద్ధి, సంక్షేమంతో పాటు వారి సమస్యలు తెలుసుకున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా ఇంటి స్థలాలు, ఇంటి లోన్లు, అర్హత ఉన్న పెన్షన్ రాకపోవడం, రోడ్లు, డ్రైన్లు ప్రధానంగా తమ దృష్టికి వచ్చాయన్నారు. అర్హత ఉండి విద్యార్థులకు తల్లికి వందనం రాకపోతే పిజిఆర్ఎస్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంటే నాగ కేశవరావు, అడపా వీరబాబు, దిడ్డి మాధవరావు, దూది కాంతారావు, పుప్పాల వెంకటరత్నం, చిట్టిప్రోలు పద్మరాజు, పడాల సత్యనారాయణ (పండు) తాటిపర్తి వెంకన్న, మడికి శ్రీను, మట్ట సూర్యనారాయణ, మాట్లాడి గుర్రాజు, మట్ట గంగరాజు, కోమలి సత్యనారాయణ, బుద్ధ బాపూజీ, కొయ్యే సామ్యూల్, పరస శ్రీనివాస్, కోర్పు రామకృష్ణ, పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సంస్థల స్థాపన దిశగా విద్యార్థులు అడుగులు వేయాలి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి ఆదిత్య బిజినెస్ స్కూల్ లో ఈరోజు వరల్డ్ యూత్ స్కిల్స్ డే "స్కిల్ స్టార్మ్" నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డి రామకృష్ణ తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రీతి ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ రవి శంకర్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు బ్రిడ్జ్ బాక్స్, క్విజ్ స్టార్మ్, ఫ్లాప్ పిచ్, స్కిల్ బిడ్, స్కిల్ స్కెచ్, డిజి పోస్టర్, ఎమోజి మీ లాంటి పోటీలను నిర్వహించామని కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య వక్త రవిశంకర్ విద్యార్థులు ఉద్యోగాల మీద మాత్రమే దృష్టి సారించకుండా స్వంతంగా వ్యాపారాలను మొదలు పెట్టాలని, తద్వారా భవిష్యత్తులో ఎంతోమందికి ఉపాధి కల్పించడంతోపాటు మరింత మందికి స్ఫూర్తిదాయకంగా ఉండడానికి వీలవుతుందని అన్నారు.తదనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో విద్యార్థులు అడిగినటువంటి ప్రశ్నలకు మరియు వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు వారి యొక్క సందేహాలు అనగా వ్యాపారము మరియు వాటి స్థాపనకు కావలసినటువంటి మూలధనము, అలాగే మార్కెటింగ్, మానవ వనరుల నిర్వహణ, డిజిటల్ మార్కెటింగ్ మరియు అనేక బిజినెస్ ఆధారిత టెక్నాలజీస్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ వారికి కావలసినటువంటి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలను లేదా వారి వ్యాపారాన్ని పెంపొందించు కోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాలల ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్ వి సుబ్బారావు, హెచ్ ఓ డి కే. రాజు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం తో పాటు, ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల వారికి నైపుణ్యాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని చేయాలని కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి మరియు సెక్రటరీ డాక్టర్ సుగుణ రెడ్డి అన్నారు.కార్యక్రమం అనంతరం పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు సర్టిఫికెట్స్ మరియు జ్ఞాపికలను అందజేశారు.

## అనాధ పేద పిల్లలకు పౌష్టికాహార పంపిణీ

**రాజమహేంద్రవరం రూరల్ , విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రాజమహేంద్ర వరం రూరల్ కొంతమూరులోబ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లల కొరకు ప్రతి నెల నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ నేకూరు మహేష్ మరియు చిట్టి కృప దంపతులు ఈనెల ఈ కార్యక్రమం నిర్వహించడానికి ఆర్థిక సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి కుటుంబానికి ఆ దేవుడు ఆయుఆరోగ్యాలు ప్రసాదించాలని ఆమె కోరారు.మరింతమంది దాతలు వీరిని స్ఫూర్తిగా చేసుకుని ఈ కార్యక్రమానికి విరాళాలు అందించాలని పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలను తమ కుటుంబ సభ్యులతో బంధువులతో స్నేహితులతో కలిసి ఇటువంటి వారి మధ్య జరుపుకొని వీరికి సహాయం చేయాలని తద్వారా ఈ పేద పిల్లలకు తగిన పౌష్టికాహారం అందించేవారు అవుతారని ఆమె పిలుపునిచ్చారు.ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం సరిగా లేకపోవడం వలన బలహీన పడుతున్నారని తద్వారా మరణం బారిన పడే ప్రమాదం ఉందని కావున మేము ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం




అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహిస్తూ ఈ వ్యాధిగ్రస్తులకు తాము చేయగలిగినంత సహాయం చేస్తున్నామని మరింత మంది దాతలు ముందుకు వచ్చినట్లయితే మరింత ఎక్కువమందికి సహాయం చేసే అవకాశం కలుగుతుందని కావున దాతలు ముందుకు వచ్చి ఈ పిల్లలకు సహాయం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాళ్ల శివశంకర్ సమస్త ప్రతినిధులు ఏ ఉదయ్ కిరణ్, సిహెచ్ ప్రదీప్ కుమార్ , భారతి, బిహాన్ ఆర్గనైజేషన్ వాలంటీర్స్ వెంకటలక్ష్మి, సంతోషి, ప్రభాకర్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సత్యసాయి కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలి

ప్రజల త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలి.

సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికుల నిరసన దీక్షలకు ఏపీ ఆదివాసీ జేఏసీ సంపూర్ణ మద్దతు.

**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలి అని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం ఏజెన్సీ మన్నెం ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు మరియు పాత తూర్పు గోదావరి జిల్లాలో అనేక ప్రాంతాలలో సత్యసాయి డ్రింకింగ్ వాటర్ అందిస్తున్న కార్మికులకు వారిమీద ఆధారపడిన కుటుబాలకు 19 నెలల వేతనాలు చెల్లించకుండా మనోవేదనకు గురిచేయటం తీవ్ర అన్యాయం అనారు.ఒక వైపు ప్రజలు సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కు అవాటుపడిన ప్రజలు సత్యసాయి ట్యాంకుల ద్వారా మంచి నీళ్ళు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు.కావున ప్రభుత్వం, సంబంధిత యాజమాన్యం తక్షణమే స్పందించి 19 నెలల వేతనాలు చెల్లించి,



సామాన్య ప్రజలకు మంచినీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.మేయు సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికులకు నిరసన దీక్షలకు ఆదివాసీ జేఏసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.

## అన్నివేళలా క్రీడా స్ఫూర్తి అలవరచుకోవాలి

'మాస్టర్స్ కప్' టోర్నీ ప్రారంభంలో అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, ఏ ఆర్ డిఎస్పీ చెంచురెడ్డి

శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్ రైసింగ్ ఫౌండేషన్ జై కిషన్ (జె.కె) ఆధ్వర్యంలో రాజమండ్రి జిల్లా పోలీస్ గ్రౌండ్ లో మాస్టర్స్ కప్ టోర్నీ (40 సం. కేటగిరీ )క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిలుగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బి ఎం మురళీకృష్ణ,ఏ ఆర్ డిఎస్పీ చెంచురెడ్డి, రాజమండ్రి సిటీ అధ్యక్షుడు వై శ్రీనివాస్, చల్లా మురళి విచ్చేసి మొదటి మ్యాచ్ జట్టు అయిన రాజమహేంద్రీ క్రికెట్ క్లబ్ వర్సెస్ ఆనంద్ వారియర్స్ ప్రారంభించారు. ఈ మాస్టర్స్ కప్ ను ఆర్గనైజ్ చేస్తున్న జైకిషన్(జె.కె), మిధున్ వర్మ , మూర్తి చౌదరి, పిల్లి శ్యామ్ గంగరాజు, కాలెపు సత్య సాయిరాం, కళ్యాణ్, నాగార్జున పాల్గొన్నారు.ఎన్ బి ఎం మురళీకృష్ణ మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న వారంతా ఉత్సాహంగా ఆడాలని, తద్వారా క్రికెట్ అభిమానులను అలరించాలని ఆకాంక్షించారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా దృఢంగా ఉండడానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులంతా స్నేహభావంతో ఉండాలని, కమిటీ సభ్యులు మరిన్ని పోటీలు నిర్వహించడానికి ఆయెరారోగ్య ఐశ్వర్యాలు కల్గించాలని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా చెంచురెడ్డి మాట్లాడుతూ, క్రీడను క్రీడగా కాకుండా జీవితంలో ఒక భాగస్వామిగా చేసుకోవాలని సూచించారు. పక్కా ప్రణాళికతో షెడ్యూల్ చేసుకుని ఫాలో అవుతున్న జై కిషన్ సారథ్యంలోని కమిటీని ఆయన అభినందించారు. ఒక్కోసారి గెలుస్తాం, ఒక్కోసారి ఓడిపోతాం కానీ స్పోర్టివ్ గా తీసుకుని ముందుకు వెళ్ళడానికి క్రీడలు చేస్తాయని ఆయన అన్నారు. నాలుగు పదుల వయస్సులో కూడా క్రికెట్ ఆడాలని పరవళ్లు తొక్కుతూ ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఆహ్వానం, ఆనందం, ఆరోగ్యం అన్నీ కలిపి ఆస్వాదించాలంటే క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. వై శ్రీనివాస్ మాట్లాడుతూ, మధ్య వయస్సు వారికి ఉత్సాహం కల్గించడానికి 40ఏళ్ల కేటగిరీలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యుక్త వయస్సులో ఒక విధంగా భావోద్వేగాలు ఉంటాయని, కొంచెం పరిణతి చెందిన తర్వాత మరోవిధంగా ఉంటాయని అన్నారు. శారీరక శ్రమ, మానసిక ఆనందం కల్గించేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయన్నారు. జైకిషన్(జె.కె) మాట్లాడుతూ సీజన్1, 8రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ తూర్పు పశ్చిమగోదావరి కాకినాడ జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్హత సొంత సామర్థ్యాన్ని పెంచే జ్ఞానం

**యూత్ స్కిల్ డే సందర్భంగా విద్యార్థులకు బాసటగా లయన్స్ క్లబ్ 320ఎ**

**డ్రాప్ అవుట్స్ కు తిరిగి దారి చూపిన డా. హిప్నో పద్మా కమలాకర్ టీమ్**

**డా. మహేంద్ర కుమార్ రెడ్డి లయన్స్ క్లబ్ 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్**

**హైదరాబాద్ , విశ్వం వాయిస్ న్యూస్ :** డ్రాప్ అవుట్స్ కు తిరిగి దారి చూపిన డా. హిప్నో పద్మా కమలాకర్ టీమ్ ను అభినందించిన లయన్స్ క్లబ్ 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి. యూత్ స్కిల్ డేను పురస్కరించుకుని, లయన్స్ క్లబ్ 320ఎ ఆధ్వర్యంలో "డా. హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్" సెంటర్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి భవిష్యత్తుపై దృష్టి సారిస్తూ,చదువులో ఆర్థికంగా వెనుకబడ్డ ముగ్గురు విద్యార్థులు హేమలత ,అనిల్,ధృవకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి, రిటైర్డ్ డి.ఎస్.పి. రామచంద్రన్, స్కిల్ డెవలప్మెంట్ చెర్మన్ వి.జే.విద్యా సాగర్ , సి.హెచ్. గోపాల్ కృష్ణ, వనితా భారత్ అధ్యక్షురాలు జి. కృష్ణవేణి, లక్ష్మీ, జయశ్రీ, ఉషశ్రీ, మరియు మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ డా. హిప్నో పద్మా కమలాకర్ హాజరయ్యి అందజేశారు.ఆర్థిక సహాయాన్ని సుభాషిణి, శారదా, సరోజా రాయ్, జి.లక్ష్మి స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'డ్రాప్ అవుట్స్ గా మారుతున్న విద్యార్థులను




పట్టించుకోకపోతే, అది దేశ భవిష్యత్తుకు పెద్ద ముప్పు అవుతుందన్నారు. చదువు ఒక ఆయుధమన్నారు. విద్యార్హత సొంత సామర్థ్యాన్ని పెంచే జ్ఞానం అని చెప్పారు. యువత శక్తిని సరైన మార్గంలో ఉపయోగించుకునేలా అందరం కలిసి పని చేయాలని తెలిపారు.అలాగే ప్రభుత్వ అంధ బాలుర ఉన్నత పాఠశాలలో 59మంది విద్యార్థులకు స్టేషనరీ, స్లేట్స్, పేపర్ లు, పోషకాహారం ను లోయర్ ట్యాంక్ బండ్,




గోశాల దగ్గర మోతీలాల్ నెహ్రూ నగర్ లో అంగన్వాడీ కేంద్రం లో "టీవీ"ని అందజేశారు. లయన్స్ క్లబ్ 320ఎ తరఫున, స్లమ్ ఏరియాలు, స్కూళ్లు, కాలేజీలలో యువతలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యాచరణను లియో చైర్మన్ మోహన్ దాస్, మెంటల్ వెల్ నెస్ కో-ఆర్డినేటర్ డా. హిప్నో పద్మా కమలాకర్ నాయకత్వంలో చేపట్టినట్టు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో విద్యా ప్రాధాన్యతతో పాటు మానసిక ఆరోగ్యంపై చైతన్యం పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు.



## ఐటీఐలో సీట్ సాధించిన పూర్వ విద్యార్థి ని సన్మానించిన విజయ సాధన హై స్కూల్ యజమాన్యం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో, కూనవరం గ్రామంలో ఉన్న విజయ సాధన హై స్కూల్ 2023 సంవత్సరంలో 10 వ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థికి ఇంటర్ లో 977 మార్కులు సాధించి %××%, మరియు మణిపూర్ లో %చీ×% లో సీటు సాధించిన సందర్భంగా విజయ సాధన స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది విద్యార్థులు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కారం అభిరామిని అందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని క్రమశిక్షణతో పట్టుదలతో ప్రతి విద్యార్థి ఉన్నప్పుడు మంచి ఫలితాలు సాధిస్తారని విజయ సాధన హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి డి. రజిని అన్నారు ఈ కార్యక్రమంలో కారం అభిరామ్ తల్లిదండ్రులను కూడా సన్మానించడం జరిగింది.

## మిచెల్ స్టార్క్ కొత్త రికార్డు

**కింగ్స్ టన్ :** ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ తన 100వ టెస్ట్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ప్రపంచ రికార్డు సృష్టించాడు. కింగ్‌స్టన్ సబీనా పార్క్‌లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్క్ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 15 బంతుల్లోనే 5 వికెట్లు తీసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. గతంలో ఈ రికార్డు ఎర్నీ తోషాక్, స్టువర్ట్ బ్రాడ్, స్కాట్ బోలాండ్ (19 బంతులు) పేరిట ఉంది. ఈ టెస్టులో 204 పరుగుల లక్ష్యఛేదనతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన వెస్టిండీస్ 27 పరుగులకే కుప్పకూలింది. స్టార్క్ మొత్తం 6 వికెట్లు తీయగా, స్కాట్ బోలాండ్ హ్యాట్రిక్ సాధించడం విశేషం. ఆసీస్ బౌలర్ల ధాటికి విండీస్ ఇన్నింగ్స్ లో ఏడుగురు బ్యాట్స్ మెన్ డకౌట్ అయ్యారు. జస్టిన్ గ్రీవ్స్ చేసిన 11 పరుగులే ఆ జట్టులో అత్యధిక స్కోరు. ఇక ఇదే మ్యాచ్ తో స్టార్క్ టెస్టుల్లో 400 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ఈ ఘనత సాధించిన నాలుగో ఆసీస్ బౌలర్ గా నిలిచాడు.

## మిథున్ రెడ్డికి హైకోర్టులో షాక్

**విజయవాడ :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. మద్యం అమ్మకాల్లో పారదర్శకతను తగ్గించేందుకు ఆన్ లైన్ పేమెంట్ విధానాన్ని మాన్యువల్ మోడల్ గా మార్చడంలో మిథున్ రెడ్డిది కీలక పాత్ర అని సిట్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ముడుపులు ఇచ్చిన కంపెనీలకే మద్యం సరఫరా అనుమతులు ఇచ్చారని, దీని కారణంగా ప్రభుత్వ ఖజానాకు రూ. 3,500 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ స్కామ్ లో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అని లూథ్రా కోర్టుకు తెలిపారు. ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని చెప్పారు.

## విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్య విధానంపై అవగాహన
# ఎంపీఎస్‌లో క్యాబినేట్ ఎన్నికలు

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట పబ్లిక్ స్కూల్ లో క్యాబినెట్ ఎన్నికలు జరిగాయి.ప్రజాస్వామ్య దేశం లో ఎన్నికలు జరిగే విధానంపై విద్యార్థి దశ నుండే అవగాహన కల్పిస్తున్న ఎంపీఎస్ యాజమాన్యం అభినందనీయులని మండపేట మండల విద్యా శాఖాధికారులు నాయుడు రామచంద్రరావు, చింతా వెంకట సోమిరెడ్డి లు అన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల తరహాలో స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఎన్నికల్లో విజేతలకు అభినందనలు తెలిపారు. ఇప్పటి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు మాట్లాడుతూ ఎందరో మహా నాయకులు పాఠశాల స్థాయిలోనే నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారన్నారు.ప్రజాస్వామ్యం పట్ల ప్రస్తుత యువతకు నమ్మకం తగ్గుతున్న తరుణంలో విద్యార్థి దశలోనే భారతదేశ వజ్రాయుధమైన ఎన్నికల ప్రక్రియను అలవర్చాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉందన్నారు. ఆ ఉద్దేశ్యంతోనే విద్యావ్యవస్థలో విద్యార్థి నాయకత్వ లక్షణాలను అలవర్చేందుకు మండపేట పబ్లిక్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రతీ ఏడాది కేబినెట్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విధానం పై పూర్తి స్థాయి అవగాహన కలిగే విధంగా నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ విత్ డ్రా, స్క్రూటినీ, ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల ప్రకటన, అనంతరం జరిగే ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన తదితర అన్ని విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించారు. ఇలాంటి ఎన్నికల వల్ల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, పోటీతత్వం



పెరుగుతాయని ఉత్తమపౌరులుగా రూపుదిద్దుకోవడానికి ఉపకరిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందిన హెడ్ బాయ్ వల్లూరి అర్జున్ నంద, హెడ్ గర్ల్ టేకి బిందు లక్ష్మి , డిప్యూటీ హెడ్ బాయ్ అగర్తి మాధవ్, డిప్యూటీ హెడ్ గర్ల్ గుణ్ణం నేహా శాన్వి చౌదరి, హౌస్ కెప్టెన్స్ కొప్పిశెట్టి హర్షిత్, కొర్లపాటి శ్రీ మోక్షిత, గోవిందరాజుల శిశిర, మగ్గం రేవంత్ శ్రీ సాయి తేజ, హౌస్ వైస్ కెప్టెన్స్ మాసాబత్తుల అభిలాష్, ఖండవల్లి హర్ష సత్య జనార్ధన్, ఎలి ప్రేమ్ జోయల్, వాసంశెట్టి అమూల్యలకు బ్యాడ్జీలు,ఫ్లాప్స్ ను అందజేసి వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్లో కాలువ ఆయకట్టు చిట్టచివరి భూములకు నీరు అందివ్వాలి

రెవెన్యూ, వ్యవసాయ, జలవనరుల శాఖ, అధికారులు ఆదేశించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూలై 15:** ఆయకట్టులో స్థిరీకరించ బడిన ప్రతి ఎకరాకు సాగు నీరు సకాలంలో అందించే దిశగా జల వనరులు వ్యవసాయ రెవెన్యూ అధికారులు పూర్తి భాగస్వామ్యం వహించా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ, వ్యవసాయ జల వనరుల శాఖ అధికారుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి సరఫరా స్థితిగతులపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగునీరు సకాలంలో కాలువ చిట్ట చివరి ఆయకట్టు భూములకు చేరడం లేదని ఫిర్యాదులు వస్తున్నాను వీటిపై అధికారులు వెంటనే స్పందించి తగు పరిష్కార మార్గాలు సూచించాలని ఆదేశిం చారు. పంట కాలువలకు పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయడం లేదని అదేవిధంగా కాలువ చివరి ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు ఇక్కట్లు పడుతున్నట్లు ప్రతికూల వార్తలు ప్రచురితమవుతు న్నాయని వీటిపై అధికా రులు దృష్టి పెట్టి పరిష్కారానికి చర్యలు గైకొనాలన్నారు.. జల వనరుల శాఖ సహాయ ఇంజనీర్, మండల వ్యవ సాయ అధికారి సంబంధిత తాహాసిల్దార్ బృందం కాలువలు వెంబడి తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఎక్కడ ఆక్రమణలు ఉన్నాయో గుర్తించడంతో పాటు సాగునీరు సవ్యంగా ఎందుకు పారడం లేదు కారణాలను అన్వేషించి పరిష్కార దిశగా చర్యలు గై కొనాలని ఆదేశించారు. కాలువలను పూడికచేత పనులకు సంబంధించి గతంలోననే ప్రతిపాదనలు సమర్పించి ఉన్నట్లయితే మరల రీజైండర్లు సమర్పిం చాలని ఆదేశించారు.. పై స్థాయి నుంచి క్రింది



స్థాయి వరకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం నీటి విడుదల జరుగుతుందని అయితే కొన్ని కారణాలవల్ల కాలువలలో సాగునీరు కొన్నిచోట్ల కాలువ మధ్యలో భూములను ముంచే స్తుందని ఈ యొక్క అడ్డంకులను గుర్తించి సవ్యంగా పారేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీలలో పూడికతీత పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి క్లీనింగ్ కు చర్యలు చేపట్టాలని డ్రైనేజీ ఇంజ నీర్లను ఆదేశించారు. కాలువలలో సాగునీటి ప్రవాహాలను నిర్దేశత స్థాయిలలో నిర్వహిస్తూ సమృద్ధిగా సాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జలవనరులు ఇంజనీర్లు డ్రైనేజీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు లైబ్రరీపై అంతస్తు నిర్మాణ పనులు పరిశీలన




**ఆలమూరు (విశ్వం వాయిస్ న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు లైబ్రరీ భవనం యొక్క పై అంతస్తు నిర్మాణ పనులను ఎంపీడీవో ఏ.రాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైబ్రరీ పాఠకులకు వసతుల కల్పనలో భాగంగా పై అంతస్తు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందుకోసం 15వ ఆర్థిక సంఘం నిధులలో మండల పరిషత్ నుంచి రూ. 6 లక్షలు, పంచాయతీ నుంచి రూ. 4 లక్షలు మొత్తం పది లక్షలతో అభివృద్ధి జరుగుతున్నట్లు ఆయన వివరించారు. నిర్మాణ పనులు అంత్యదశకు చేరుకున్నాయన్నారు. దీంతో ఈనెల 18న పై అంతస్తు ప్రారంభించి, లైబ్రరీ పాఠకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఈదల నల్లబాబు, లైబ్రేరియన్ నమశ్శివాయ పాల్గొన్నారు.

## ఈదరపల్లి జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కలెక్టర్ కూడదు




**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూలై 15:** ఈదరపల్లి వంతెన ఎగువన దిగువన ఉన్న జంక్షన్ల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవా రం స్థానిక కలెక్టరేట్ నందు మున్సిపల్ ఆర్ అండ్ బి రెవెన్యూ ఏపీ ఈడీసీఎల్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి ఇటీవల ఆధునికరించిన ఈదరపల్లి వంతెన ఎగువ దిగువ జంక్షన్ లను అ మ్ముడ మున్సిపల్ శాఖల సమన్వయంతో సుంద రీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఎగువ దిగువ జంక్షన్లో అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పాటుపడాలని సూచించారు మ్యాప్ ఆధారంగా పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా సుందరీ కరణ పనులను పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆర్డిఓ కే మాధవి,ఏపీఈడీసీఎల్ ఎస్సీ రాజకుమారి ఆర్ అండ్ బి ఎస్సీ రాము పాల్గొన్నారు

## సున్నం వారి గూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డే వేడుకలు

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, వర రామచంద్రపురం మండలంలోని సున్నం వారి గూడెం ఆశ్రమ పాఠశాలలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం



ఆవశ్యకత గురించి ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్ మాట్లాడుతూ యువతను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో పొట్టి మరియు సాంకేతిక శిక్షణ యొక్క కీలకపాత్రను గుర్తించడానికి 2014లో జులై 15న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.ఐ టీ-ఐ టీ ఈ ఎస్ వృత్తి విద్య ఉపాధ్యాయులు నాగబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్య మరియు శిక్షణలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని, యువతకు నైపుణ్యాల అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచాలని, దీనిలో భాగంగా పాఠశాలలో సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కోర్సు ద్వారా విద్యార్థులు తమ ప్రతి విద్యార్థిని పెంచుకోవాలని తెలిపారు. 2025 ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం థిమ్ గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ నైపుణ్యం ద్వారా యువత సాంద్రీకత కేంద్రీకృతం పై అవగాహన తెలియజేయడం అని తెలిపారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన సాంస్కృతి కార్యక్రమాలు పై పోటీలు నిర్వహించి విజేతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధి అధికారులు ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

అమలాపురం ,జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ జూలై 15: దిండి ఆత్రేయపురం అంత ర్వేది బీచ్ అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ ఫెసిలిటీ సౌకర్యాలను మెరుగుప రిచేందుకు ఆరు పాయింట్లు గుర్తించి టెండర్లు పిలవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు పర్యాటక రంగ అభివృద్ధి అధికారులు ఆరు బోటింగ్ పాయింట్లకు సంబంధిం చిన ఏజెన్సీల ప్రతినిధు లతో జిల్లా కలెక్టర్ సమా వేశం నిర్వహించి ఇటీవల రూపొందించి సమర్పిం చిన సమగ్ర ప్రతిపాదనల పై సమీక్షించారు వశిష్ట గోదావరి నది బంగాళా ఖాతంలో కలిసే ప్రత్యేక మైన నదీముఖ ద్వారం వద్ద బోటింగ్ స్పోర్ట్స్ నిర్వ హించడం ద్వారా పర్యా టకపరంగా ఆదాయాన్ని గణనీయంగా ఆర్జించేందు కు అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర తెలిపారు. అంత ర్వేది ఏటా వేలాది మంది యాత్రికులను ఆకర్షిస్తుం దని అయితే, పర్యాటక మౌలిక సదుపాయాలు ఇంతవరకు అభివృద్ధి చెందలేదన్నారు.గౌతమి గోదావరి,వశిష్ట గోదావరి నదుల శాఖలు కాటన్ బ్యారేజీ వద్ద ఉద్భవించి కోనసీమ జిల్లా గుండా ప్రవహించి చివరకు బంగాళాఖాతం సముద్రం లోనికి ప్రవేశిస్తున్నాయన్నారు .కాటన్ బ్యారేజీ భాగంలోని బొబ్బర్లంక హెడ్ లాక్‌ల నుండి ప్రారం భమై ప్రధాన కాలువ బొబ్బర్లంక నుండి ఆత్రేయ పురం మండలంలోని లొల్ల వరకు దాదాపు 13 కి.మీ పొడవునా ప్రవహిస్తుంద న్నారు. లోల్లా విలేజ్ వద్ద మూల విభజన ఒక అద్భు తమైన పురాతన నిర్మా ణాన్ని సూచిస్తుందన్నారు, గొప్ప దృశ్యాలతో కూడిన అద్భుతమైన ప్రదేశం లోల్ల లాకులకు అత్యంత సమీ పంలో ఉన్న ప్రతిష్టాత్మక మైన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శించి ప్రకృతిని ఆస్వాదిస్తార న్నారు లోల్ల లాకులు చిన్న ద్వీపాలు, కాలువలు, లాకులు, కొబ్బరి చెట్లు మొదలైనవి కలిగి ఉంటా యనీ సుదూర ప్రాంతాల నుండి కస్టమర్లను ఆకర్షిం చడానికి సహా యపడు తుందనీ స్థానిక ఆధ్యాత్మిక భావన పర్యాటకులకు కొత్త అనుభూతిని ఇస్తుం దనీ పర్యాటకులు స్పీడ్ బోట్లు, ఫుడ్ కోర్టులు, బోటింగ్ స్పోర్ట్స్ అనువుగా తీర్చిది ద్దాలన్నారు. ప్రాజెక్ట్ మొత్తంగా పరిశ్రమ యొక్క పరిధి, సాధ్యతను మరియు ప్రధానంగా ఆర్థిక, సాంకేతి క మరియు మార్కెట్ విలు వలను భూ సేకరణ అంచ నాలను గుర్తించేం దుకు ఈనెల 18వ తేదీన క్షేత్రస్థాయిలో పర్యటించి సామాజిక-ఆర్థిక ప్రభా వాన్ని క్షుణ్ణంగా విచారిం చడం జరుగుతుందన్నారు ఈ ప్రాజెక్టులు మరింత ఎక్కువ మందికి పరోక్షంగా ప్రత్యక్షంగా ఉపాధిని సృష్టించగలవన్నారు సేవల






డిమాండ్‌ను తీర్చు తూ తద్వారా పరిశ్రమకు సేవ మద్దతును అందించే ఉత్పత్తి ,సేవలను పెంచడా నికి ఇతర వ్యాపార సంస్థల కు సహాయపడుతుంద న్నారు తద్వారా మరింత ఉపాధి జీవనోపాధి ఉత్పత్తి సర్వీసెస్. సుందరమైన కోనసీమ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ సౌకర్యాన్ని త్వరితగతిన ఏర్పాటుకు అంతర్వేది బోటింగ్ సర్వీసెస్ దోహద పడుతుందన్నారు పర్యా వరణ పర్యాటకాన్ని ప్రోత్సహించే, పవిత్రమైన అంతర్వేది ఆలయానికి సాంస్కృతిక ప్రయాణానికి మద్దతు ఇచ్చి, స్థానిక జనాభాకు ఉపాధిని కల్పించే అధిక-నాణ్యత పర్యాటక ఆకర్షణను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యమన్నారు. పర్యాటకం కోసం 50 సీట్ల ప్యాసింజర్ బోట్ సర్వీస్ వంటి వివిధ రకాల రైడ్‌లు ఉన్నాయన్నారు. ఈ రైడ్‌లు దిండి వద్ద ఏపీటీడీసీ ఆమో దించిన జెట్టీని ఉపయోగించి ప్రారంభించబ డతాయన్నారు.ఇది కార్యాచరణ సామర్థ్యం మరియు భద్రతను నిర్ధారిస్తుందనీ.ఈ ప్రాజెక్ట్ లోతట్టు జలమార్గాల భద్రతా నిబంధనలను పూర్తిగా పాటించేలా మెరైన్ జల వనరులు మత్స్య శాఖల ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. టికెట్ కౌంటర్లు, వేచి ఉండే ప్రాంతాలు, పార్కింగ్, విశ్రాంతి గదులు ఆహార దుకాణాలు వంటి సౌక ర్యాలను స్థానికంగా అభివృద్ధి చేసేందుకు భూసేకరణ చేపడతామ న్నారు. ఈ బోటింగ్ ప్రాజెక్ట్ ఒక మంచి పర్యావరణ పర్యాటక వెంచర్‌గా అవత రించే స్థితికి చేరనుంద న్నారు.దిండిలో వృత్తిపరం గా నిర్వహించబడే బోటింగ్ వాటర్ స్పోర్ట్స్ హబ్‌ను స్థాపించడానికి మూడు ఏజెన్సీలు ఆరు పాయింట్ల లలో అభివృద్ధికి సిద్ధమ య్యాయన్నారు పర్యాటక అనుభవాలలో అత్యున్నత భద్రత నాణ్యతా ప్రమాణా లను నిర్ధారించి,స్థానిక సాంస్కృతిక పర్యాటకాన్ని స్థిరంగా ప్రోత్సహించడం. సజావుగా కార్యకలాపాలు పర్యాటక నిబంధ నలకు అనుగుణంగా కేంద్రీకృత టికెటింగ్ మరియు నిర్వ హణ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంరైడ్ రకం స్పీడ్ బోట్ జెట్ స్కీ రైడ్50-సీట్ల బోటింగ్ ఏర్పాటు చేయడం చేయడం జరుగుతుందన్నా రు స్థానిక యువతకు ప్రత్య క్షంగా మరియు పరోక్షంగా ఉపాధిని సృష్టిస్తుందన్నారు.కోనసీమ ప్రాంత పర్యా టక ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేస్తుందన్నారు, సురక్షితమైన ఆనందించద గిన జల రవాణాను సులభతరం చేస్తుందన్నారు అంతర్వేది ఆలయానికి ఆధునిక నీటి ఆధారిత వినోదాన్ని సాంస్కృతిక పర్యాటకంతో కలపడం ద్వారా, ఈ ప్రాజెక్ట్ యాత్రికులు, కుటుంబాలు సాహస ప్రియులతో సహా విభిన్న పర్యాటక ప్రేక్షకు లకు ప్రత్యేకమైన అనుభ వాలను అందిస్తుందన్నారు అనుబంధ సేవా ప్రదాత లకు మద్దతు ఇస్తుందన్నా రు. కోనసీమ ప్రాంతం యొక్క పర్యాటక ప్రొఫైల్‌ను గణనీయంగా పెరుగుతుంద న్నారూ. వశిష్ట గోదావరి నది సంగమం వద్ద ఉన్న అంతర్వేది బీచ్ వద్ద సమగ్ర సాహస జల క్రీడా సౌక ర్యాన్ని అభివృద్ధి అభివృ ద్ధికి ఈ ప్రాజెక్టు దోహదప డుతుందన్నారు గోదావరి- కోనసీమ టూరిజం స ర్క్యూట్‌లో ఆర్థిక ప్రోత్సా హాన్ని సృష్టిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషా %శీ%తి, పర్యాటక శాఖ ఆర్ది పవన్ కుమార్, బోటింగ్ అధికారి గంగ బాబు, జిల్లా పర్యాటక అధికారి అన్వర్ ఏజెన్సీలు ప్రతినిధులు పాల్గొన్నారు

# జామపండ్లు మీకూ ఇష్టమా? వీరికి విషంతో సమానం




కొద్దిగా వగరు, మరికాస్త పులుపు, ఇంకాస్త తీపి.. రుచులతో జామ పండ్లు తినేందుకు భలేగా ఉంటాయి. జూలై మొదలు సెప్టెంబర్ వరకు మార్కెట్లలో జామపండ్లు దర్శనమిస్తాయి. జామపండ్ల సీజన్ వచ్చేసింది. కొద్దిగా వగరు, మరికాస్త పులుపు, ఇంకాస్త తీపి.. రుచులతో జామ పండ్లు తినేందుకు భలేగా ఉంటాయి. జూలై మొదలు సెప్టెంబర్ వరకు మార్కెట్లలో జామపండ్లు దర్శనమిస్తాయి. అందుకే వీటిని పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. రుచి మాత్రమే కాదు దాని ఆరోగ్య ప్రయోజనాలు, సరసమైన ధర కారణంగా ఈ పండును పేదవాడి ఆపిల్ అని పిలుస్తారు. ఈ పండు పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఆపిల్ మాదిరి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు జామపండును ఎక్కువగా తినకూడదని అంటున్నారు . ఎందుకో తెలుసా? జామపండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ కంటే నాలుగు రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వాటిలోని విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వీటిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. జామపండ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. కణాలను రక్షిస్తాయి. క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. అయితే, కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు జామపండ్లను తినకూడదు. ఇటీవలి కాలంలో కిడ్నీ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. కాబట్టి జామపండ్లను తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. జామపండ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు అదనపు పొటాషియాన్ని సమర్థవంతంగా ఫిల్టర్ చేయలేరు. కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు జామపండ్ల తినడానికి ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. జామపండ్లలో ఫ్రక్టోజ్ తో పాటు విటమిన్ సి కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలతో బాధపడేవారికి సమస్యలు వస్తాయి. వీటిని తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు పెరుగుతాయి. ముఖ్యంగా రాత్రిపూట వీటిని తీసుకోవడం వల్ల సమస్యలు మరింత పెరుగుతాయి. జామపండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిది. ఇప్పటికే కడుపు నొప్పి, విరేచనాలు, తీవ్రమైన మలబద్ధకం ఉన్నవారు వీటిని ఎక్కువగా తినడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఇది మీ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఈ పండులోని విత్తనాలు కొంతమందికి జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తాయి.

# వర్షాకాలంలో ఈ పండ్లు తిన్నారో రోగాలకు రెడ్ కార్పెట్ పరిచినట్లే..



వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ జ్వరం వంటి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నిజానికి వర్షాకాలంలో, తేమ, దుమ్ము, బ్యాక్టీరియా, వైరస్‌ల వేగవంతమైన పెరుగుదలకు దారితీస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే ఈ సీజన్‌లో మనం తీసుకునే ఆహారం గురించి కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యానికి మంచి పండ్లను తింటాము. వర్షాకాలం ప్రారంభమైంది. ఈ సమయంలో పిల్లలు, వృద్ధుల ఉన్న ఇళ్లలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే ఈ సీజన్‌లో వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది. వాటిలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ జ్వరం వంటి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నిజానికి వర్షాకాలంలో, తేమ, దుమ్ము, బ్యాక్టీరియా, వైరస్‌ల వేగవంతమైన పెరుగుదలకు దారితీస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే ఈ సీజన్‌లో మనం తీసుకునే ఆహారం గురించి కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యానికి మంచి పండ్లను తింటాము. కానీ వర్షాకాలంలో కొన్ని పండ్లను తినకూడదని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లు తినడం ఆరోగ్యానికి మరింత హానికరమట. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు అధికంగా ఉండే పండ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ: ఈ పండ్లు వేసవిలో ఎక్కువగా లభిస్తాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలంలో తేమతో కూడిన వాతావరణానికి ఇవి మంచివి కావు. ఇవి సులభంగా బ్యాక్టీరియాతో కలిసిపోయి కడుపు సంబంధిత సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ పండును ఎక్కువగా ఇష్టపడితే, అవి తాజాగా ఉన్నప్పుడు మాత్రమే తినండి. వాటిని కోసి రోజంతా తినకండి. లేదా ఫ్రిజ్‌లో ఉంచవద్దు. ఇది ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. మామిడి పండ్లు: సాధారణంగా మామిడి పండ్లు వేసవిలో రారాజు. కానీ అవి వర్షాకాలంలో కూడా మనకు తినడానికి అందుబాటులో ఉంటాయి. కానీ మామిడి పండ్లు తినే వారి సంఖ్య ఏ కాలంలోనూ తగ్గదు. కాబట్టి గుర్తుంచుకోండి, వర్షాకాలంలో వచ్చే మామిడి పండ్లలో అధిక స్థాయిలో బ్యాక్టీరియా, శిలీంధ్రాలు ఉంటాయి. ఈ కారణంగా మామిడి పండ్లను తినడం సురక్షితం కాదు. అందుకే వర్షాకాలంలో మామిడి పండ్లను నివారించాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. లిచీ: లీచీలను చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ వర్షాకాలంలో వాటిని తినడం మంచిది కాదు. ఎందుకంటే వాటిలో బ్యాక్టీరియా, ఇతర వ్యాధికారకాలు ఉండవచ్చు. అవి వర్షాకాలంలో ఆహార సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. వర్షాకాలంలో వాటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి.

# ప్రాణాలు తీసే ప్లేట్‌లెట్స్ లోపం



ఆరోగ్యమే మహాభాగ్యం. మన శరీరం ఇచ్చే సూచనలను చాలా సార్లు నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇది భవిష్యత్తులో తీవ్ర ఆరోగ్య ప్రమాదాలకు దారి తీయవచ్చు. అలాంటి ఒక పరిస్థితే రక్తంలో ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గడం. రక్తంలో ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్‌లెట్స్ అనే మూడు రకాల కణాలు ఉంటాయి. ఇవి ప్లాస్మా ద్రవంలో తేలుతూ ఉంటాయి. శరీరానికి గాయం అయినప్పుడు ప్లేట్‌లెట్స్ రక్తాన్ని గడ్డలుగా మారుస్తాయి. దీంతో, రక్తస్రావం ఆగుతుంది. ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గితే రక్తం గడ్డకట్టదు. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రక్తంలో ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్న ఈ పరిస్థితిని థ్రోంబోసైటోపెనియా అంటారు. ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గినప్పుడు శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్లేట్‌లెట్ కౌంట్ అంటే రక్తంలో రక్త ఫలకాల సంఖ్యను కొలిచే పరీక్ష. ఆరోగ్యకరమైన పెద్దవారిలో సాధారణంగా ప్రతి మైక్రోలీటర్ రక్తానికి 1,50,000 నుంచి 4,50,000 ప్లేట్‌లెట్స్ ఉండాలి. స్త్రీలలో: సుమారు 1,50,000 నుంచి 3,50,000 వరకు ఉండాలి. వయసు, లింగాన్ని బట్టి ఈ సంఖ్యలో స్వల్ప తేడాలు కనిపిస్తాయి. 64 ఏళ్లు పైబడిన వారిలో సగటు సాధారణ విలువ 1,50,000 కంటే కాస్త తక్కువగా ఉండవచ్చు. చాలా మంది డెంగ్యూ వస్తేనే ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గుతుందని భావిస్తారు. అయితే, డెంగ్యూ మాత్రమే కాదు ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గడానికి అనేక ఇతర కారణాలు సైతం ఉంటాయి. విటమిన్ బి12, ఫోలేట్, ఐరన్ వంటి పోషకాలు తక్కువ అవ్వడం కూడా ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గడానికి ఒక కారణం నిపుణులు చెబుతున్నారు. తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ ఉన్నప్పుడు కనిపించే లక్షణాలు శరీరంలో ప్లేట్‌లెట్స్ తక్కువ ఉన్నప్పుడు కొన్ని స్పష్టమైన లక్షణాలు కనిపిస్తాయి. చిన్న గాయాలు సైతం తీవ్ర రక్తస్రావం కలిగిస్తాయి. చర్మంపై చిన్న నీలం, ఎరుపు, ఊదా రంగు గుర్తులు (చిన్న చిన్న రక్తస్రావాల వల్ల) కనిపిస్తాయి. ముక్కు నుంచి లేదా చిగుళ్ళ నుంచి ఎక్కువగా రక్తం కారుతుంది. మలం నల్లగా మారడం లేదా రక్తం కనిపించడం. ఎరుపు లేదా గులాబీ రంగు మూత్రం. రక్తంతో వాంతులు అవ్వడం. స్త్రీలకు పీరియడ్స్ సమయంలో అసాధారణంగా రక్తస్రావం పెరగడం. తీవ్రమైన తలనొప్పి. కండరాలు లేదా కీళ్లలో నిరంతర నొప్పి. బలహీనంగా, తల తిరుగుతున్నట్లు అనిపించడం. ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరగాలంటే ఏం చేయాలి? శరీరంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య పెంచడానికి కొన్ని ఆహారాలు సహాయపడతాయి: పోషకాలు: ఫోలేట్, విటమిన్-బి12, విటమిన్-సి, విటమిన్-డి, విటమిన్-కె సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. బొప్పాయి: ప్లేట్‌లెట్స్ పరిమాణం పెంచడానికి బొప్పాయిని ఆహారంలో చేర్చుకోవచ్చు. అధ్యయనాల ప్రకారం, బొప్పాయి ఆకులు ప్లేట్‌లెట్స్ సంఖ్య, ఎర్ర రక్త కణాలు పెంచడానికి సహాయపడతాయి. ఈ ఆకులను మరిగించి రసం తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

# టీ ఎక్కువగా తాగుతున్నారా..



టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. మరీ ముఖ్యంగా ఆఫీసుల్లో పని చేసే వారు రోజుకు రెండు లేదా మూడు సార్లు టీ తాగుతుంటారు. అయితే నిపుణులు మాత్రం ఎక్కువగా టీ తాగకూడదని చెబుతుంటారు. ఉదయం అయ్యిందంటే చాలు చాలా మంది టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. కొంత మంది అయితే టీ తాగనిదే రోజుగడవ నట్లు ఉంటుందని చెబుతుంటారు. ఇంకొందరు తప్పకుండా ప్రతి రోజూ ఉదయం కప్పు కాఫీతాగినిదే తల నొప్పిగా ఉంటుందంటారు. అలా చాలా మంది టీకి అలవాటు పడిపోయారు. అయితే టీ తాగడం మంచిదే అయినప్పటికీ అతిగా తాగడం వలన అనేక రకాలైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నదంట. ప్రస్తుతం వర్షకాలం. ఈ సీజన్‌లో ఎక్కువ తేమగా ఉంటుంది. అంతే కాకుండా వాతావరణం కూడా చాలా చల్లగా ఉండటంతో చాలా మంది ఎక్కువగా టీ తాగడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. కానీ టీ ఎక్కువగా తాగకూడదంట. కనీసం రోజుకు రెండు లేదా మూడు కప్పుల టీ తాగడం ఆరోగ్యానికి ప్రమాదకరం కాదు, కానీ అంతకు మించి తాగడం వలన ఐరన్ లోపం, నిద్రలేమి, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయంట. అదే విధంగా ఎక్కువగా టీ తాగడం వలన కొందరిలో తల తిరగం, రక్తపోటు పెరగడం వంటి సమస్యలు ఎక్కువవుతాయని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కొందరు ఎక్కవ మోతాదులో బ్లాక్ టీ లేదా టీ తీసుకుంటుంటారు. కానీ దీని వలన ఇది గుండెపై తీవ్ర ప్రభావం చూపుతుందంట. అధికంగా టీ తాగడం వలన కొన్ని సార్లు ఇది శరీరంలోని అనేక సమస్యలకు కారణం అవుతుంది. మరీ ముఖ్యంగా చేతులు వణకడం, ఆందోళన వంటి సమస్యలు తలెత్తుతాయంట. అంతే కాకుండా పరగడుపున టీ తాగడం వలన ఇది జీర్ణక్రియ సమస్యలను తీసుకొస్తుంది. అలాగే టీ అధికంగా తాగడం వలన ఎముకలు బలహీన పడుతాయంట. టీ అధికంగా తాగితే కాల్షియ లోపం ఏర్పడుతుందంట. దీని వలన ఎముకలు బలహీన పడటమే కాకుండా ఎముకలు విరిగే ప్రమాదం కూడా లేకపోలేదంటున్నారు నిపుణులు. అలాగే ఎక్కువగా టీ తాగడం వలన ఆందోళన పెరగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, రక్త పోటు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయంట. అంతే కొంత మంది బరువు తగ్గిపోతారంట. అందువలన వీలైనంత వరకు టీని తక్కువ మోతాదులో తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

# కాకర ఆరోగ్యానికి మంచిదే.. కానీ వీరికి మాత్రం విషంతో సమానం!

కాకర ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ముఖ్యంగా డయాబెటిస్ తో బాధపడేవారికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అందుకే దీనిని తరచుగా ఆహారంలో భాగంగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఇందులో అనేక రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు, ప్రోటీన్, కొవ్వు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, అలాగే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాకరకాయ విటమిన్ సికి అద్భుతమైన మూలం. ఒక కప్పు కాకరలో విటమిన్ సి దాదాపు 41.5 గ్రాములు ఉంటుంది. ఇందులో మంచి మొత్తంలో ఫోలేట్ కూడా ఉంటుంది. ఇది విటమిన్ బీ9 సహజ రూపం. ఇది కణాల పెరుగుదల, అభివృద్ధికి అవసరం. అంతేకాకుండా కాకరకాయలో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇందులో పాలకూర కంటే రెండు రెట్లు ఎక్కువ కాల్షియం, అరటిపండ్ల కంటే రెండు రెట్లు ఎక్కువ పొటాషియం ఉంటుంది. కాకరకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి కణాలను మంట, ఆక్సీకరణ నష్టం నుంచి రక్షిస్తాయి. కానీ కొంతమంది కాకరకాయ తినడం వల్ల మేలు కంటే హాని ఎక్కువగా జరుగుతుంది. ఇందులోని అధిక పోషకాలు కారణం. జీర్ణ సమస్యలు, వాంతులు, విరేచనాలతో బాధపడేవారు కాకరకాయ తినకుండా ఉండాలి. ఎందుకంటే ఇది అటువంటి సమస్యలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు కాకరకాయకు దూరంగా ఉండాలి. శారీరకంగా బలహీనంగా ఉన్నవారు ఎక్కువ కాలం ఉపవాసం ఉన్నవారు, శస్త్రచికిత్సల కారణంగా రక్తం కోల్పోయిన వారు కూడా కాకరకాయ తినకూడదు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తీవ్రంగా తగ్గిస్తుంది. ఫలితంగా తలతిరగడం, మూర్ఛపోవడం వంటి సమస్యలు సంభవించవచ్చు. ఇన్సులిన్, డయాబెటిస్, ఇతర మందులు తీసుకునే వ్యక్తులు కాకరను మితంగా తీసుకోవాలి. లేకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా తగ్గవచ్చు. కొన్ని మందులు తీసుకునే వారికి కాకరకాయ తినడం వల్ల జీవక్రియ ప్రక్రియ దెబ్బతింటాయి. అందువల్ల ఏవైనా సమస్యలకు మందులు తీసుకునేటప్పుడు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే కాకర తీసుకోవడం మంచిది. మూత్రపిండాలు, కాలేయ సమస్యలతో బాధపడేవారు కాకర అధికంగా తినకూడదు.



# ఏదో ఒకటి చేయాల్సిందే..



**ఇంటర్నెట్ డెస్క్:** సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే..చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.
ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

# భూమిపైకి శుభాంశు శుక్లా

**వాషింగ్టన్:** అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా నింగి నుంచి సగర్వంగా నేలకు తిరిగొచ్చాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు.. మరో ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి సురక్షితంగా భూపైకి చేరుకున్నారు యాక్సియం-4 మిషన్ లో భాగంగా... అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు భూమిపైకి చేరుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 2.50 నిమిషాలకు కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్ అయ్యారు. డ్రాగన్ స్పేస్ క్యాప్స్‌లో భూమి మీదకు చేరుకున్నారు. వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



### ఐఎస్ఎస్ నుంచి ఘనంగా వీడ్కోలు

ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆ సందర్భంగా పరస్పర కౌగిలింతలు, కరచాలనాలు ముగిసిన అనంతరం వాతావరణం ఉద్వేగపూరితంగా మారింది. 18 రోజుల పాటు కలిసి గడిపిన క్షణాలను అందరూ ఆనందంగా నెమరేసుకున్నారు. ముఖ్యంగా శుభాంశు రుచి చూపిన క్యారెట్, పెసరపప్పు హల్వాను ఎన్నటికీ మర్చిపోలేమని సహచరులు చెప్పుకొచ్చారు.

### జూన్ 25న శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ప్రారంభం

శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర జూన్ 25, 2025న ప్రారంభమైంది. అమెరికాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా శుక్లా బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. అక్కడ పైలట్ శుక్లా నేతృత్వంలోని గ్రూప్ మొత్తం 60 రకాల శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించింది. ఇందులో శుక్లా ఒక్కరే స్వయంగా 7 ప్రయోగాలు నిర్వహించారు.

### ఐఎస్ఎస్‌లో 60కి పైగా ప్రయోగాలు

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో 18 రోజులు గడిపింది. ఆ క్రమంలో 60 కీలక ప్రయోగాలు చేపట్టింది. అంతరిక్షంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై శుక్లా అధ్యయనం చేశారు. మానవ జీర్ణవ్యవస్థ ఖగోళంలో ఎలా పని చేస్తుందనే అంశంపై భారత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక వీడియోను ఆయన రూపొందించారు.
దాంతోపాటు నలుగురు వ్యోమగాముల బృందం తమ మానసిక స్థితిగతులపైనా ప్రయోగాలు చేసి చూసింది. ఆ క్రమంలో ఫ్లోటింగ్ వాటర్ బబుల్ తయారు చేసి అందులో గడిపింది. అది అద్భుతమైన అనుభవమని శుభాంశు గుర్తు చేసుకున్నారు. "ఐఎస్ఎస్‌లో ప్రతి క్షణాన్నీ పూర్తిగా ఆస్వాదించా. ముఖ్యంగా కిటికీ పక్కన కూచుని కిందకు చూడటాన్ని. బహుశా నా జీవితంలోకెల్లా అత్యంత అద్భుతమైన అనుభూతి అది" అని చెప్పారు. అంతరిక్షంలో వ్యవసాయం దిశగా కూడా వ్యోమగాములు పలు కీలక పరీక్షలు జరిపారు.

### 76 లక్షల మైళ్లు..288 భూ ప్రదక్షిణలు

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో గడిపిన 18 రోజుల్లో భూమి చుట్టూ ఏకంగా 76 లక్షల మైళ్లకు పైగా ప్రయాణించింది. ఆ క్రమంలో 288 సార్లు భూప్రదక్షిణలు చేసింది.

### నవభారత శకమిది శుభాంశు భావోద్వేగం

భూమికి తిరుగు ప్రయాణమయ్యే ముందు శుభాంశు ఐఎస్ఎస్‌లో వీడ్కోలు ప్రసంగం చేశారు. 41 ఏళ్ల ముందు రాకేశ్ శర్మ రూపంలో తొలి భారతీయుడు అంతరిక్షంలో కాలు పెట్టిన క్షణాలను, అక్కడినుంచి భారత్ కనిపించిన తీరును వర్ణించిన వైనాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. "మా తిరుగు ప్రయాణం సందర్భంగా ఈ రోజు ఆకాశం నుంచి భారత్ ఎలా కనిపిస్తుందో చూడాలని మా బృందమంతా ఉత్సాహపడుతోంది. నేటి భారత్ ఘనమైన ఆకాంక్షల భారత్. నిర్భయ భారత్. సగర్వంగా తలెత్తుకుని సాగుతున్న భారత్. అందుకే నేడు కూడా నా దేశం మిగతా ప్రపంచమంతటి కంటే మిన్నగా (సారే జహా సే అచ్ఛా) కనిపిస్తోందని చెప్పగలను" అంటూ నాడు రాకేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలను శుభాంశు పునరుద్ఘాటించారు. అక్కడి సహచరులపై శుభాంశు ఈ సందర్భంగా ప్రశంసల జల్లు కురిపించారు. "ఈ యాత్ర ఇంత అద్భుతంగా సాగుతుందని జూన్ 25న ఫాల్కన్%-%9 రాకెట్ ద్వారా అంతరిక్షానికి పయనమయ్యే క్షణాల్లో నేనస్సలు ఊహించలేదు! ఇదంతా ఇదుగో, ఇక్కడ నా వెనక నుంచున్న ఈ అద్భుతమైన వ్యక్తుల వల్లే సాధ్యమైంది. ఈ యాత్రను మా నలుగురికీ అత్యంత ప్రత్యేకమైనదిగా మార్చింది వీళ్లే. అంకితభావంతో కూడిన ఇలాంటి అద్భుతమైన వృత్తి నిపుణులతో కలిసి పని చేయడం నిజంగా మరచి పోలేని అనుభూతి" అంటూ హర్షం వెలిబుచ్చారు.

# కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునన విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటన్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. వాణిజ్యం విషయం లో విధిస్తున్న టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15-20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్‌పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్‌లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది.ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది




నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్‌లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు.కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్‌లు మరింత పెరుగుతాయి. బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది. ఈ టారిఫ్‌లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.

## రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు



**ఢిల్లీ:** భారత్ జోడోయాత్రలో నమోదైన కేసులో భాగంగా ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరైంది. భారత్ జోడోయాత్రలో ఇండియన్ ఆర్మీని కించపరిచే విధంగా రాహుల్ వ్యాఖ్యలు చేశారనే పరువు నష్టం కేసులో ఆయనక లక్నో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిలోభాగంగా రూ. 20 వేల పూచీకత్తు, రెండు బాండ్లు సమర్పించారు రాహుల్ గాంధీ న్యాయవాదులు. ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది కోర్టు. 2022, డిసెంబర్ 16వ తేదీన భారత్ జోడో యాత్రలో భాగంగా భారత్ ఆర్మీ సైనికుల్ని రాహుల్ కించ పరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంక్ శ్రీవాస్తవ తరఫను వివేక్ తివారీ అనే న్యాయవాది రాహల్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఇండియన్ ఆర్మీని రాహల్ కించపరిచారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను చైనా ఆర్మీ కొడుతున్నా భారత్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ జోడోయాత్రలో ప్రశ్నించారు. ఎల్‌వోసీ వెంబడి చైనా చర్యలకు భారత్ ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని నిలదీశారు. ఈ వ్యాఖ్యలపైనే రాహుల్‌పై కేసు నమోదైంది. భారత్ ఆర్మీని కించపరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. అదే సమయంలో దేశంలోని పలు చోట్ల రాహుల్ గాంధీపై ప్రత్యర్థి పార్టీలు రాజకీయ పిటిషన్లు దాఖలు చేశాయి. మరొకవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాందీకి ఈ జనవరిలో ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది. 2019లో లోక్‌సభ ఎన్నికల సమయంలో జార?ండ్‌లోని చైబాసా పట్టణంలో బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన హంతకుడు అని మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకుడు నవీన్ ఝా 2019లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఆమెది ఆత్మహత్య కాదు..
## భాజపా వ్యవస్థ చేసిన హత్య



**ఇంటర్నెట్‌డెస్క్:** లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటించుకొన్న యువతి మూడు రోజులు మృత్యువుతో పోరాడి మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య అని భాజపాపై మండిపడ్డారు. బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులు.. బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే భాజపా వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య. మోదీజీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?. దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థిని విభాగాధిపతి సమీర్‌సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తన మాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి పురోగతి కన్పించలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధిత విద్యార్థిని కాలేజీ క్యాంపస్‌లోనే నిరసన చేపట్టింది. ఈక్రమంలోనే జూన్ 12న ఒక్కసారిగా ప్రిన్సిపల్ కార్యాలయానికి పరుగెత్తిన ఆమె.. అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తోటి విద్యార్థులు ఆమెను రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం బాధితురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా సోమవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయింది.

## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగిందని, ఇది పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)చేసిన కుట్ర అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ ఉగ్రదాడి అనంతరం మే 7న పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత్ 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రతీకార దాడులు చేపట్టింది. పహల్గామ్ దాడికి విదేశీ ఉగ్రవాదులను మాత్రమే మోహరించాలని, పూర్తి గోప్యతను పాటించాలని, కశ్మీరీ ఉగ్రవాదులను తీసుకోవద్దని ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ .. లష్కర్ కమాండర్ సాజిద్ జట్‌కు నిర్దిష్ట ఆదేశాలు ఇచ్చిందని భద్రతా వర్గాలు తెలిపాయి. కొంతకాలంగా జమ్ముకశ్మీర్ ఉంటున్న విదేశీ ఉగ్రవాదుల ప్రమేయంతో ఈ దాడులకు పాల్పడాలని కూడా వారు సూచించారని సమాచారం. స్థానిక ఉగ్రవాదులు ఈ ఘటనలో పాల్గొనలేదని ఒక సీనియర్ అధికారి టైమ్స్ ఆఫ్ ఇండియాకు తెలిపారు. నిషేధిత లష్కరే తోయిబా సంస్థకు ప్రాక్సీ గ్రూప్ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ పహల్గామ్ దాడికి బాధ్యత వహించింది. దాడి చేసిన ఇద్దరూ పాకిస్తాన్ జాతీయులుగా భద్రతా దళాలు గుర్తించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే ఆరోపణలతో ఇద్దరు స్థానికులను అరెస్ట్ చేశారు. మే 7న 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ ఈ ఉగ్ర దాడికి ప్రతిస్పందించింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బాంబు దాడులు చేసి, వందమంది ఉగ్రవాదులను అంతమొందించింది.

బిజినెస్

# పెరిగిన బంగారం ధరలు?

## భారత్‌పై 20 శాతం సుంకాలు!




భారత్‌పై అమెరికా 20 శాతం సుంకాలు విధించే అవకాశం ఉందని సమాచారం. ఇతర దేశాల మాదిరి భారత్‌కు సుంకం డిమాండ్ లేఖ రాకపోవచ్చని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వారు పేర్కొన్నట్టు రిపోర్టులు వస్తున్నాయి. అమెరికా, భారత్ మధ్య చర్చలు గోప్యంగా ఉన్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా భారతదేశం నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 20 శాతం కంటే తక్కువకు తగ్గించే ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం, భారత్‌పై బేస్‌లైన్ 10 శాతం, అదనపు సుంకం 16 శాతం కలుపుకుంటే మొత్తంగా 26 శాతం టారిఫ్ అమలవుతోంది. ముఖ్యంగా వ్యవసాయం, ఫార్మాస్యూటికల్స్, సెమీకండక్టర్స్ వంటి రంగాల్లోని టారిఫ్ సమస్యలపై ఇరుదేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నట్టు సమాచారం.

## స్టాక్ మార్కెట్లకు లాభాలు..




కనిష్టాల వద్ద మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో మార్కెట్లు సానుకూలంగా స్పందిస్తున్నాయి. త్రైమాసిక ఫలితాల సీజన్ కావడం కూడా మార్కెట్లకు కలిసి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి. గత కొన్ని రోజులుగా నిరాశాజనకంగా కదలాడుతున్న దేశీయ సూచీలు ఎట్టకేలకు లాభాల బాట పట్టాయి. కనిష్టాల వద్ద మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో మార్కెట్లు సానుకూలంగా స్పందిస్తున్నాయి. త్రైమాసిక ఫలితాల సీజన్ కావడం కూడా మార్కెట్లకు కలిసి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి. ఐటీ, ఫార్మా రంగాలు నష్టాల్లో కొనసాగుతుండగా, బ్యాంకింగ్ రంగం లాభాలను ఆర్జిస్తోంది సోమవారం ముగింపు (82, 253)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 250 పాయింట్లు లాభపడి 82, 495 వద్ద గరిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 208 పాయింట్ల లాభంతో 82, 462 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 77 పాయింట్ల లాభంతో 25, 159 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పిరామిల్ ఎంటర్‌ప్రైజెస్, బంధన్ బ్యాంక్, హీరోమోటోకార్ప్, పీజీ ఎలక్ట్రోఫాస్ట్, ఫోర్టిస్ హెల్త్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హెచ్‌సీఎల్ టెక్, ఐనాక్స్ విండ్, మ్యాన్‌కైండ్ ఫార్మా, గ్లెన్‌మార్క్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 236 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 295 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.93గా ఉంది.

బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు



మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. జూలై 15, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,890 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,560గా ఉంది. జూలై 14, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,880గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.99,890గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.92,550గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.91,560గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,890 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,560 లుగా ఉంది. ఇక వెండి కొనుగోలు చేసే వారికి మాత్రం గుడ్ న్యూస్ అని చెప్పాలి. నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.124,900గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. కిలో వెండి ధర రూ.124,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.124,900లుగా ఉంది.

## జియోపీసీ వచ్చేస్తోంది..
# ఇక ప్రతి టీవీ ఒక కంప్యూటరే!

రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ భారతదేశంలో కొత్త వర్చువల్ డెస్క్‌టాప్ సేవను, జియోపీసీని ప్రారంభించింది. ఇది జియో సెట్-టాప్ బాక్స్ ద్వారా నడుస్తుంది, టీవీని పూర్తిస్థాయి పిసిగా మారుస్తుంది. క్లౌడ్-ఆధారిత సేవ కావడంతో, ఇది వెబ్ బ్రౌజింగ్, డాక్యుమెంట్ ఎడిటింగ్ వంటి పనులను చేయడానికి అనువైనది. రిలయన్స్ ఇండస్ట్రీస్ విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ భారతదేశంలో వర్చువల్ డెస్క్‌టాప్ సేవలు ప్రారంభించింది. ఈ డెస్క్ టాప్‌తో ఒక జూఖ కొనాల్సిన పని ఉండదు. ఇది క్లౌడ్-ఆధారిత వర్చువల్ డెస్క్‌టాప్, సెట్-టాప్ బాక్స్ ద్వారా నడుస్తుంది. జియో సెట్-టాప్ బాక్స్‌కు కనెక్ట్ చేసిన ఏ టీవీ అయినా పూర్తి స్థాయి వ్యక్తిగత కంప్యూటర్‌గా మార్చుకోవచ్చు. అయితే ఈౡజని ఉపయోగించడానికి వినియోగదారులకు కీబోర్డ్, మౌస్ అవసరం. ఈ సేవ ప్రస్తుతం ఉచిత ట్రయల్ దశలో ఉంది. జియో సెట్-టాప్ బాక్స్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు. జియో ప్లాట్‌ఫామ్ ప్రవేశపెట్టిన కొత్త వర్చువల్ డెస్క్‌టాప్ సేవ జియోపీసీ. ఇది




జియో సెట్ టాప్ బాక్స్‌కు కనెక్ట్ చేయబడిన ఏదైనా టీవీని క్లౌడ్-పవర్డ్ పర్సనల్ కంప్యూటర్‌గా మారుస్తుంది. ఇంట్లో పర్సనల్ యూసేజ్ కోసం, ముఖ్యంగా కంప్యూటర్లు తక్కువగా ఉండే ప్రాంతాలలో సరసమైన కంప్యూటింగ్‌ను తీసుకురావడానికి రూపొందించబడిన జియోపీసీ, వెబ్ బ్రౌజింగ్, డాక్యుమెంట్ ఎడిటింగ్, వర్చువల్ లెర్నింగ్ వంటి ముఖ్యమైన డెస్క్‌టాప్ పనుల కోసం దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ చర్యతో ఇండియా డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి జియో తన బ్రాడ్‌బ్యాండ్ పరిధిని, పెరుగుతున్న టీవీ వినియోగదారుల స్థావరాన్ని ఉపయోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. జీఅశీౖజ పూర్తిగా క్లౌడ్ ద్వారా పనిచేస్తుంది. జీఅశీ సెట్ టాప్ బాక్స్‌పై నడుస్తుంది. ఇది జీఅశీఖీఱఎవతీ ప్లాన్‌లతో వస్తుంది లేదా విడిగా కొనుగోలు చేయవచ్చు. యాక్టివేట్ చేసిన తర్వాత, వినియోగదారులు కీబోర్డ్, మౌస్‌ని ఉపయోగించి వారి టీవీలో వర్చువల్ డెస్క్‌టాప్ ఇంటర్‌ఫేస్‌ను యాక్సెస్ చేయవచ్చు. ఈ సిస్టమ్ ౕాఱఎతీమాటటఱఎవతో ప్రీలోడెడ్‌గా వస్తుంది. వెబ్ బ్రౌజర్ ద్వారా వీఱఎతీశంశీట్ ౕాటటఱఎవకి యాక్సెస్‌కు మద్దతు ఇస్తుంది. కెమెరాలు, ప్రింటర్లు వంటి అధునాతన పరికరాలకు ప్రస్తుతం మద్దతు లేనప్పటికీ, ఈ ప్లాట్‌ఫామ్ ప్రాథమిక కంప్యూటింగ్ పనుల కోసం ఆప్టిమైజ్ చేయబడింది. ఇది విద్యార్థులు, సాధారణ వినియోగదారులు, సాంప్రదాయ ౖజ సెటప్ లేని ఎవరికి మంచి ఎంపిక అవుతుంది. ముఖ్యంగా ౖజ పనిచేయడానికి వినియోగదారులకు ఎల్లప్పుడూ యాక్టివ్ ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం.

# భారత్‌తో నాలుగో టెస్టు.. ఇంగ్లండ్ జట్టు ప్రకటన!

క్రీడా వాయిస్

## 8 ఏళ్ల తర్వాత స్టార్ ప్లేయర్ రీఎంట్రీ

టీమిండియాతో నాలుగో టెస్టుకు 14 మంది సభ్యులతో కూడిన తమ జట్టును ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు మంగళవారం ప్రకటించింది. ఎనిమిదేళ్ల తర్వాత ఇంగ్లండ్ టెస్టు జట్టులోకి ఎడమచేతి వాటం స్పిన్నర్ లియామ్ డాసన్ పునరాగమనం చేశాడు. లార్డ్స్ టెస్టులో గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్‌ను ఇంగ్లండ్ సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ విషయాన్ని ఈసీబీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మూడో టెస్టులో బషీర్ చేతి వేలికి గాయం కావడంతో మిగిలిన రెండు టెస్టులకు బషీర్ దూరమయ్యాడు. డాసన్ చివరగా 2017లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ తరపున టెస్టు మ్యాచ్ ఆడాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో డాసన్‌కు సెలక్టర్లు పిలుపునిచ్చారు. అతడికి బ్యాట్‌తో రాణించే సత్తా కూడా ఉంది. దీంతో తుది జట్టులో అతడికి చోటు దక్కడం దాదాపు ఖాయమన్పిస్తోంది. ఇక తొలి మూడు టెస్టులో విఫలమైన ఓపెనర్ జాక్ క్రాలీకి సెలక్టర్లు మరో అవకాశమిచ్చారు. అదేవిధంగా ఇంగ్లండ్ టెస్టు జట్టులో భాగంగా ఉన్న జేమీ ఓవర్టన్, సామ్ కుక్, తిరిగి కౌంటీ క్రికెట్‌లోకి ఆడేందుకు వారిని ఈసీబీ రిలీజ్ చేసింది. భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు మాంచెస్టర్ వేదికగా జూలై 23 నుంచి ప్రారంభం కానుంది.



### లార్డ్స్‌లో హార్ట్ బ్రేకింగ్..

ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత్ పోరాడి ఓడిపోయింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా 22 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. 193 పరుగుల లక్ష్యఛేదనలో 170 రన్స్‌కు గిల్ సేన ఆలౌటైంది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (181 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 61 నాటౌట్) విరోచిత పోరాటం కనబరిచినప్పటికి జట్టును గెలిపించలేకపోయాడు.

ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బెన్ స్టోక్స్ తలా మూడు వికెట్లు పడగొట్టగా.. కార్స్ రెండు, క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది.

### నాలుగో టెస్టుకు ఇంగ్లండ్ జట్టు

బెన్ స్టోక్స్ (డర్హామ్) - కెప్టెన్, జోఫ్రా ఆర్చర్ (సస్సెక్స్), గస్ అట్కిన్సన్ (సర్రే), జాకబ్ బెథెల్ (వార్విక్‌షైర్), హ్యారీ బ్రూక్ (యార్క్‌షైర్), బ్రైడాన్ కార్స్ (డర్హామ్), జాక్ క్రాలే (కెంట్), లియామ్ డాసన్ (హాంప్‌షైర్), బెన్ డకెట్ (నాటింగ్ హామ్‌షైర్), ఓలీ పోప్ (సర్రే), జో రూట్ (యార్క్‌షైర్), జేమీ స్మిత్ (సర్రే), జోష్ టంగ్ (నాటింగ్‌హామ్‌షైర్), క్రిస్ వోక్స్ (వార్విక్‌షైర్)

## డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టిక టాప్‌లో ఆస్ట్రేలియా.. మరి టీమిండియా?



లార్డ్స్ టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ సంచలన విజయం, జమైకాలో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా చిత్తు చేయడంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో 24 గంటల వ్యవధిలో రెండు టెస్టు మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులను అలరించాయి. లార్డ్స్ వేదికగా ఉత్కంఠభరితంగా సాగిన మూడో టెస్టులో భారత్‌పై 22 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించగా.. జమైకాలో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్‌ను 176 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు చేసింది. 204 పరుగుల లక్ష్య చేధనలో ఆసీస్ బౌలర్ల ధాటికి విండీస్ కేవలం 29 పరుగులకే కుప్పకూలింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోర్ చేసిన జట్టుగా విండీస్ రికార్డులకెక్కింది. మరోవైపు భారత్ మాత్రం ఆఖరి వరకు పోరాడి ఓటమి పాలైంది. ఈ రెండు ఫలితాలతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో మార్పులు చోటు చేసుకున్నాయి.

### టాప్‌లో ఆసీస్..


ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో ఆస్ట్రేలియా 100 విజయ శాతం, 36 పాయింట్లతో డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అదేవిధంగా లార్డ్స్ టెస్టులో ఓటమి భారత జట్టుపై గట్టిప్రభావాన్ని చూపింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో టీమిండియా(33.33 విజయ శాతం) నాలుగో స్థానానికి పడిపోయింది. అయితే ఈ టెస్టుకు ముందు 50 శాతంతో నాలుగో స్దానంలో ఉన్న ఇంగ్లండ్.. ఇప్పుడు 66.67 విజయశాతంతో భారత్‌ను వెనక్కి నెట్టి రెండో స్ధానానికి దూసుకెళ్లింది. శ్రీలంకతో సమానంగా విజయం శాతం ఉన్నప్పటికి పాయింట్ల పరంగా ఇంగ్లండ్ ముందుంజలో ఉండడంతో రెండో స్థానానికి చేరుకుంది. మూడో స్ధానంలో శ్రీలంక కొనసాగుతోంది. ప్రస్తుతం ఇంగ్లండ్ ఖాతాలో 24 పాయింట్లు ఉండగా.. శ్రీలంక వద్ద 16 పాయింట్లు ఉన్నాయి.

## క్రికెటర్ యశ్ దయాల్‌ను అరెస్టు చేయకండి. స్టే ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు

ప్రయాగ్‌రాజ్: క్రికెటర్ యశ్ దయాల్‌కు ఊరట లభించింది. అతన్ని అరెస్టు చేయవద్దు అని అలహాబాద్ హైకోర్టు స్టే ఇచ్చింది. ఓ మహిళను లైంగికంగా వేధించినట్లు ఆ ఐపీఎల్ క్రికెటర్‌పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున యశ్ దయాల్ ఆడుతున్నాడు. తదుపరి విచారణ వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ విషయాన్ని అతని తరపు న్యాయవాది గౌరవ్ త్రిపాఠి పేర్కొన్నారు. జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ క్రికెటర్ దయాల్ పిటీషన్ దాఖలు చేశాడు. 27 ఏళ్ల క్రికెటర్‌పై జూలై ఆరో తేదీన పిటీషన్ నమోదు అయ్యింది. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 69 (మోసపూరితంగా, లైంగికంగా వేధించడం) కింద కేసు బుక్ చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ మహిళను శృంగారపరంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఇద్దరూ అయిదేళ్ల క్రితం కలుసుకున్నారు. కానీ దయాల్ ప్రతిసారి పెళ్లిని వాయిదా వేస్తూ వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రికెటర్ మరో అమ్మాయితో తిరుగుతున్నట్లు సదరు మహిళ ఫిర్యాదులో వెల్లడించింది. ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవియన్స్ పోర్టల్‌కు జూన్ 21వ తేదీన ఆమె ఫిర్యాదు అందింది.








# అతడి మాటల్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు

తన మాటలు, చేతలతో కాంట్రవర్సీలకు కేరాఫ్ అయిన విజయ్ దేవరకొండ ప్రస్తుతం చాలా సైలెంట్ అయిపోయాడు. మరో 15 రోజుల్లో ఇతడు నటించిన 'కింగ్డమ్' సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నెమ్మదిగా ప్రమోషన్లు మొదలుపెట్టారు. నిర్మాత నాగవంశీ లేటెస్ట్‌గా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. చిత్ర విశేషాలతో పాటు విజయ్ దేవరకొండని నెటిజన్లు టార్గెట్ చేయడం గురించి కూడా మాట్లాడారు. కారణం లేకుండానే అలా చేస్తున్నారని తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు. 'విజయ్ దేవరకొండని అందరూ తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అలానే కారణం లేకుండా అతడిని ఎందుకు టార్గెట్ చేస్తున్నారో నాకు అర్థం కావట్లేదు. 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్?లో కావొచ్చు, రీసెంట్‌గా బాలీవుడ్ ఇంటర్వ్యూలో కావొచ్చు.. అతడు మాట్లాడింది వేరే అర్థం వచ్చేలా మార్చేస్తున్నారు' అని నాగవంశీ చెప్పుకొచ్చాడు. విజయ్ దేవరకొండ విషయానికొస్తే కెరీర్ ప్రారంభంలో పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి, గీతగోవిందం తదితర సినిమాలతో సక్సెస్ అందుకున్నాడు. దీంతో తర్వాత సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఆటిట్యూడ్‌తో మాట్లాడేవాడు. ఈ విషయమై సోషల్ మీడియాలో గట్టిగానే ట్రోల్స్ వచ్చేవి. అందుకు తగ్గట్లు గత కొన్నేళ్లుగా ఇతడు చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాయి. మరీ ముఖ్యంగా గత రెండు చిత్రాలు లైగర్, ఫ్యామిలీ స్టార్ అయితే ఘోరమైన రిజల్ట్ అందుకున్నాయి. అందుకే ఇప్పుడు విజయ్ పూర్తిగా సైలెంట్ అయిపోయాడు. హిట్ కొట్టిన తర్వాత మాట్లాడుదాం అనుకుంటున్నారు. 'కింగ్డమ్'.. జూలై 31న థియేటర్లలోకి రానుంది. మరోవైపు రాహుల్ సంక్రిత్యాన్ తోట సినిమా, దిల్ రాజు నిర్మాణంలో 'రౌడీ జనార్ధన్' అని మరో మూవీ విజయ్ దేవరకొండ చేస్తున్నాడు. ఈ మూడు కూడా సక్సెస్ అయితేనే విజయ్ కెరీర్ పరంగా నిలబడతాడు. లేదంటే మాత్రం రేసులో వెనకబడిపోతాడు.




## గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి



# ఆర్ఆర్ఆర్ చూసి.. 'వీళ్లతోనేనా నేను యాక్ట్ చేసింది' అని ఫీలయ్యా



జెనీలియా..ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్. ఆమె కోసమే సినిమాకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. బాయ్స్, సత్యం, బొమ్మరిల్లు, హ్యాపీ, రెడీ, ఢీ చిత్రాలు సూపర్ హిట్‌గా నిలవడంలో జెనీలియా కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా బొమ్మరిల్లు బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే కారణం.. హాసిని పాత్రలో జెనీలియా కనబర్చిన నటననే. ఇప్పటికీ జెనీలియా అనగానే అందరికి హాసిని పాత్రే గుర్తొస్తుంది. ఆ ఒక్క సినిమాతో జెనీలియా స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ఆ తర్వాత ఎన్టీఆర్, బన్నీ, రామ్ చరణ్, రామ్ పోతినేని..ఇలా అప్పటి యంగ్ హీరోలందరితోనూ నటించింది. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకొని సినిమాలకు దూరమైంది. దాదాపు పదమూడేళ్ల తర్వాత మళ్లీ తెలుగు తెరపై కనిపించబోతుంది ఈ అల్లరి బ్యూటీ. ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా నటిస్తున్న తొలి సినిమా 'జూనియర్'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా జెనీలియా మీడియాతో మాట్లాడుతూ.. టాలీవుడ్ స్టార్ హీరోలైన ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్‌లపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వారితో కలిసి నటించినప్పుడు ఇంత గొప్ప స్టార్స్ అవుతారని ఊహించలేదని చెబుతోంది. ఇప్పుడు వాళ్లను స్టార్ హీరోలుగా చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఆర్ఆర్ఆర్ సినిమాలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లను చూసి.. 'వీళ్లతోనేనా నేను నటించాను' అనుకున్నా. ఎన్టీఆర్ చాలా గొప్ప నటుడు అని ఎప్పుడు చెబుతుంటాను. నిజంగా ఆయన సినిమా ఇండస్ట్రీకి ఒక వరం అని చెప్పాలి. మూడు పేజీల డైలాగుని కూడా సింగిల్ టేక్‌లో చెబుతుంటాడు. రామ్ చరణ్ అమెజింగ్. అతనితో కలిసి ఆరెంజ్ సినిమా చేశాను. ఆర్ఆర్ఆర్‌లో ఆయన ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఇక అల్లు అర్జున్.. చాలా ఎనర్జిటిక్ పర్సన్. హ్యాపీ సినిమా షూటింగ్ సమయంలో ఆయన చాలా హుషారుగా ఉండేవాడు. ఇప్పుడు వీరందరిని పాన్ ఇండియా స్టార్స్‌గా చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది' అని జెనీలియా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల మరణించిన కోటా శ్రీనివాస్‌రావు గురించి మాట్లాడుతూ.. 'ఆయన గొప్ప నటుడు. బొమ్మరిల్లు సినిమా షూటింగ్ సమయంలో ఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. ఎలా నటించాలో చెప్పేవారు. ఆయనతో కలిసి రెడీ కూడా చేశాను. ఆయన మరణవార్త వినగానే దిగ్భ్రాంతికి గురయ్యాను. అంతగొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడం నా అదృష్టం' అని జెనీలియా చెప్పింది.

## వార్2లో ఆ సీన్‌కి బొమ్మ చిరిగిపోవడం ఖాయమట.. నాగ వంశీ కామెంట్స్‌కి అంచనాలు పీక్స్‌కి

ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే లక్ష్యంతో యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న భారీ మల్టీ స్టారర్ చిత్రం వార్ 2. ఇప్పుడు ఈ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి తాజా వివరాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తి కాగా, టీజర్ విడుదల తరువాత కొంత మేర నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ ముమ్మరంగా మొదలవకపోవడం కూడా అభిమానుల్లో నిరాశ కలిగించింది. తాజాగా ఈ సినిమాను తెలుగులో విడుదల చేయనున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ చేసిన కామెంట్లు మళ్లీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఆ సీన్ బాగా వచ్చింది. స్క్రీన్ చిరిగిపోతుంది!" అంటూ ఎన్టీఆర్ మాస్ ఎంట్రీపై భారీ క్రేజ్‌ను క్రియేట్ చేశారు. అభిమానులు ఆ సీన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతేకాదు, ఈ సినిమా రైట్స్ ఎందుకు దక్కించుకున్నారనే ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం మరింత ఆసక్తికరంగా ఉంది. "హృతిక్ – ఎన్టీఆర్ స్క్రీన్ షేర్ చేసుకుంటారనే ఆలోచనే నాకు బేస్. వారిద్దరి మధ్య వార్ ఎలా ఉంటుందో చూడాలని ఈ సినిమాను తీసుకున్నాను అని నాగవంశీ వెల్లడించారు. ఈ సినిమాకు 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com